

తోటి ఉపాధ్యాయుడి వద్ద లంచం డిమాండ్..
ఆఫీస్ వదిలి బడిలో దుకాణం!.. డిఇఓను కూడా ప్రశ్నించిన ఎసిబి

## గూడూరులో ఎసిబి కలకలం

పట్టుబడ్డ ఎంఈఓ, స్కూల్ అసిస్టెంట్..

2లో




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 09, ఏప్రిల్ 2026 | 16 పేజీలు




ప్రభాత వార్తతో మాజీ మంత్రి జలగం ప్రసాదరావు

• తెగిపోయిన పెద్దవాగు

# రూ.50కోట్ల అప్రోచ్ కాలువ పనుల్లో దోపిడి..!

కమలాపురం అవినీతిపై సిబిఐ విచారణ కోరతాం
బాధ్యులపై ఇప్పటిదాకా చర్యలు శూన్యం
సమ్మక్క సారక్క అభివృద్ధి పేరుతో దగా
ఓ మంత్రి పేరుతో ఇరిగేషన్ దందా
ఇకపై తాను క్షేత్ర సందర్శన చేస్తా
గిరిజన ప్రయోజనాలు హరిస్తే సహించేది లేదు

2లో

ములుగు క్రైం బ్యూరోప్రభాతవార్త : ములుగు జిల్లా కమలాపురం ప్రాంతంలో నీటిపారుదల శాఖలో జరుగుతున్న అవినీతి భాగోతాలు హద్దులు దాటిపోతున్నాయని., నాసిరకం పనులతో ప్రజాధనం పెద్ద ఎత్తున లూటీ అవుతున్నదని., మాజీ మంత్రి జలగం ప్రసాదరావు తీవ్రారోపణలు చేశారు. ఈ జిల్లా ప్రభాత వార్త ప్రతినిధుల బృదంతో ఆయన బుధవారం మాట్లాడుతూ., రహదారి.. దీంతో అనుబంధంగా అప్రోచ్ కెనాల్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.50కోట్ల నిధులను మంజూరు ఇచ్చిందని.,తొలుత ఓ ప్రఖ్యాత కాంట్రాక్ట్ కంపెనీ టెండర్ దక్కించు కోగా., దీన్ని ఓ పథకం ప్రకారం హైజాక్ చేసి అక్రమానికి శ్రీకారం చుట్టారని దుయ్యబట్టారు. దీనికి సంబంధించిన నాణ్యతని గమనిస్తే బాధకలుగుతున్నదని., గిరిజన ప్రాంతాల్లో ఆ బడుగు జీవుల జీవన ప్రమాణాలను పెంచేందుకు ఉద్దేశించిన ప్రజాహితమంతా దొంగల పాలైపోతే ఇక మానవత్వం అనే మాటకు అర్థం ఏముందని జలగం ఆవేదన వ్యక్తం చేశారు.









## జిల్లాలో కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : తెలంగాణలోని జనగామ జిల్లా రాజకీయం గానే కాక, పరిపాలనా పరంగానూ ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమవుతోంది. జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి సందీప్‌కుమార్ ఝూ తనదైన శైలిలో దూసుకు పోతున్నారు. గతంలో రాజన్న సిరిసిల్ల వంటి జిల్లాల్లో పనిచేసిన అనుభవంతో జనగామలో పాలనను పరుగులు పెట్టిస్తున్నారు.

# మార్క్‌పాలన..!

2లో



అండగా ప్రజలు, అడ్డుగా అడ్డంకులు..!!
ప్రజావాణిలో మానవత్వం -భరోసా కల్పించే నిర్ణయాలు
అధికారుల సమన్వయం, పాలకుల అసంతృప్తి, వివాదాలు.. సవాళ్లు..

2లో

## కమలాపురం అవినీతిపై

# సిబిఐ విచారణ కోరతాం

### రూ.50కోట్ల అప్రోచ్ కాలువ పనుల్లో దోపిడి
### ఓ మంత్రి పేరుతో ఇరిగేషన్ దందా
### పెదవాగు తెగిపోతే దిక్కులేదు
### బాధ్యులపై ఇప్పటిదాకా చర్యలు శూన్యం
### సమ్మక్క సారక్క అభివృద్ధి పేరుతో దగా
### ఇకపై తాను క్షేత్ర సందర్శన చేస్తా
### గిరిజన ప్రయోజనాలు హరిస్తే సహించేది లేదు
### ప్రభాతవార్తతో మాజీ మంత్రి జలగం ప్రసాదరావు

**ములుగు క్రైం బ్యూరో/ప్రభాతవార్త :** ములుగు జిల్లా కమలాపురం ప్రాంతంలో నీటిపారుదల శాఖలో జరుగుతున్న అవినీతి భాగోతాలు హద్దులు దాటిపోతున్నాయని.,నాసిరకం పనులతో ప్రజాధనం పెద్దఎత్తున లూటీ అవుతున్నదని.,మాజీ మంత్రి జలగం ప్రసాదరావు తీవ్రారోపణలు చేశారు. ఈ జిల్లా ప్రభాతవార్త ప్రతినిధుల బృదంతో ఆయన బుధవారం మాట్లాడుతూ.,రహదారి.. దీంతో అనుబంధంగా అప్రోచ్ కెనాల్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.50కోట్ల నిధులను మంజూరు ఇచ్చిందని.,తొలుత ఓ ప్రఖ్యాత కాంట్రాక్ట్ కంపెనీ టెండర్ దక్కించుకోగా.,దీన్ని ఓ పథకం ప్రకారం హైజాక్ చేసి అక్రమానికి శ్రీకారం చుట్టారని దుయ్యబట్టారు. దీనికి సంబంధించిన నాణ్యతని గమనిస్తే బాధకలుగుతున్నదని.,గిరిజన ప్రాంతాల్లో ఆ బడుగు జీవుల జీవన ప్రమాణాలను పెంచేందుకు ఉద్దేశించిన ప్రజాహితమంతా దొంగల పాలైపోతే ఇక మానవత్వం అనే మాటకు అర్థం ఏముందని జలగం ఆవేదన వ్యక్తం చేశారు. ఓ రాష్ట్ర మంత్రికీ ఇందులో ప్రధాన వాటాలున్నాయంటూ., ఇక్కడ ఇంజనీర్లే కొందరు దందా చేస్తున్నారని, ఆయన్ని అడ్డుపెట్టి సివిల్ వర్కుల్ని ఎంత ఘోరంగా పూర్తి చేస్తున్నారో..ఇక్కడికి వెళ్ళి చూస్తే ఎవరికైనా అవగతమవుతుందన్నారు. తమను ఎవరూ ఏమీ చేయలేరనే ధీమాతో పేట్రేగిపోతున్నారని, అధికారం ఉన్నన్ని రోజుల్లో ఎంత త్వరగా దోచేసుకోవాలో అంత త్వరగా పబ్బం గడిపేసుకునేందుకు తంటాలు పడుతున్నారని ఎద్దేవా చేశారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని చిన్నచితకా కాంట్రాక్టర్లకయితే ప్రభుత్వం బిల్లులు చెల్లించకుండా ఏడిపిస్తున్నదని.,ఇలాంటి బడాబాబులకు మాత్రం ఖజానా తలుపులు తెరిచి కూర్చుంటున్నదని ఆరోపించారు. కింది నుంచి మీది దాకా అడుగడుగునా అందరికీ కోట్లల్లో ముడుపులు అందుతున్న కారణంగానే వీరి బిల్లులు సకాలంలో చెల్లింపబడుతున్నాయన్నారు.

### సమ్మక్క దేవతకూ బడా కాంట్రాక్టర్ల దగా

పవిత్ర గిరిజన పుణ్యక్షేత్రమైన సమ్మక్క సారలమ్మ సన్నిధిలోనూ ఈ స్వార్థ బడా కాంట్రాక్టర్లు నయవంచనకు పాల్పడుతున్నారని జలగం ప్రసాదరావు విరుచుకుపడ్డారు. మేడారం జాతరకు లక్షల్లో భక్తులు హాజరవుతున్నందున., ఇక్కడ రహదారులు ఇతరత్రా సమస్త మౌలిక సదుపాయాల కల్పనకోసం రూ.170 కోట్లకు పైగా నిధులు మంజూరైతే.,ఇప్పటిదాకా సాగిన ఈ పనుల నాణ్యత ఏమేరకు ప్రజామోదయోగ్యమో ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. రూ.50 కోట్ల బిల్లులు డ్రా చేసేశారని.,నాణ్యత ఘోరంగా ఉన్నట్లు అన్ని వర్గాల వారి నుంచీ ఆరోపణలు వినిపిస్తున్నాయని.,అందువల్ల కమలాపురం, అలానే ఈ మేడారం లో ఇన్నికోట్లతో జరిగిన.,జరుగుతున్న సివిల్ వర్కుల నాణ్యతపై తాను సిబిఐ విచారణ కోరనున్నట్లు జలగం ప్రకటించారు. దీంతోబాటు స్థానిక గిరిజన ప్రజలు సయితం అక్రమాలను నిలదీయాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

### పెదవాగు తెగిపోతే దిక్కులేదు

భద్రాద్రికొత్తగూడెం అశ్వారావుపేట మండలంలోని పెదవాగు ప్రాజెక్ట్ వరదల్లో కొట్టుకుపోయి ఈ ఏడాది జూలై 18 కి రెండేళ్ళు పూర్తవుతుందని.,తాము ఎన్నిరకాల ప్రయతాలు చేసినా పునరుద్ధరణకు ఒక్క పైసా విదల్చని సర్కార్., ఇలాంటి పనులకు మాత్రం కోట్లు దుబారా చేస్తున్నదని ప్రసాదరావు ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది జాతీయ ఎస్టి కమీషన్ వారు సందర్శించి.,నిధుల విడుదలకోసం అనేక ప్రతిపాదనలు చేసినా ఫలితం లేకుండా పోయిందని., ఈ విధ్వంసానికి కారణమైన ఇంజనీర్లపై ఇప్పటిదాకా కనీస చర్యలు తీసుకోలేదని, త్వరలో దీనికోసం కూడా ఆయకట్టు రైతుల సహకారంతో ప్రత్యక్ష పోరాటానికి సిద్ధపడతామన్నారు.

# గూడూరులో ఎసిబి కలకలం

### పట్టుబడ్డ ఎంఈఓ, స్కూల్ అసిస్టెంట్
### తోటి ఉపాధ్యాయుడి వద్ద లంచం డిమాండ్
### ఆఫీస్ వదిలి బడిలో దుకాణం!
### డిఇఓను కూడా ప్రశ్నించిన ఎసిబి

**గూడూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** గూడూరు మండలంలో బుధవారం ఎసిబి దాడులు చోటు చేసుకున్నాయి. పదవీ విరమణ చేయబోతున్న ఓ ఉపాధ్యాయుడి నుండి లంచం తీసుకుంటూ ఇంచార్జి ఎమ్మీఓతో పాటు ఓ స్కూల్ అసిస్టెంట్ అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) అధికారులకు చిక్కారు. విద్యా వనరుల కేంద్రం కార్యాలయంలో కాకుండా సరస్వతి నిలయంగా ఉన్న ఓ పాఠశాల ప్రాంగణంలో ఈ అవినీతి తంతు జరగడం ఆశ్చర్యకరం! వివరాలిలా ఉన్నాయి. గూడూరు ఎమ్మీఓగా భాధ్యతలు నిర్వహిస్తున్న అయోధ్యాపురం హైస్కూల్ హెచ్ఎం జె రవికుమార్, అదే పాఠశాలకు చెందిన స్కూల్ అసిస్టెంట్ చంద్రమౌళిలు ఓ ఉపాధ్యాయుడి నుండి రూ.15 వేలు లంచం తీసుకుంటూ బుధవారం ఎసిసి అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఈనెలలో పదవివిరమణ చేయబోతున్న మండలంలోని గుండెంగ శివారు వాగ్యాతండా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు రవీందర్ తన రిటైర్‌మెంట్ పేపర్స్ తయారు చేయడానికి ఎమ్మీఓ లంచం ఆశించడంతో ఆయన ఎసిబి అధికారులను ఆశ్రయించారు. దీంతో ఎసిబి అధికారులు వలపన్ని పట్టుకున్నారు. సంబంధిత వివరాలను ఎసిబి డిఎస్పి సాంబయ్య విలేకరులకు వెల్లడించారు. ఈనెల 30న పదవీవిరమణ చేయనున్న ఉపాధ్యాయుడు రవీందర్ అందుకవసరమైన పేపర్ల తయారీ కోసం ఎమ్మీఓ రవికుమార్‌ను ఆశ్రయించగా అందుకు ఆయన రూ.45 వేలు లంచం ఆశించి ఆ మొత్తాన్ని తమ పాఠశాల స్కూల్ అసిస్టెంట్ చంద్రమౌళికి ఇవ్వమని చెప్పాడు. దీంతో అంత మొత్తం ఇచ్చుకోలేనని నెల రోజులుగా ఎమ్మీఓ చుట్టు తిరుగుతున్న రవీందర్ ఎట్టకేలకు రూ.15 వేలు ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకొని లంచం ఇవ్వడం ఇష్టం లేని సదరు ఉపాధ్యాయుడు ఎసిబి అధికారులను ఆశ్రయించారు. కాగా బుధవారం అయోధ్యాపురం పాఠశాలలో ఎమ్మీఓ రవికుమార్‌కు, స్కూల్ అసిస్టెంట్ చంద్రమౌళికి భాధిత ఉపాధ్యాయుడు రూ.15వేలు లంచం ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు ఎసిబి డిఎస్పి సాంబయ్య తెలిపారు. లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎమ్మీఓ రవికుమార్, స్కూల్ అసిస్టెంట్ చంద్రమౌళిని అరెస్టు చేయడం జరిగిందని, వీరిద్దరిని గురువారం ఉదయం వరంగల్ ఎసిబి కోర్టులో జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం హాజరుపరుస్తామని ఆయన తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనుల కోసం ఎవరు లంచం ఆశించినా ఎసిబి టోల్‌ఫ్రీ నంబర్ 1064 లేదా తన ఫోన్ నం.9154388912 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ దాడుల్లో ఎసిబి ఇన్‌స్పెక్టర్లు ఎల్ రాజు, ఎస్ రాజు, ప్రభాకర్‌లు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా పాఠశాల ప్రాంగణంలో ఎసిబి దాడులు జరగడం కలకలం రేపింది. అయోధ్యాపురం హెచ్ఎంగా ఉన్న రవికుమార్ ఎమ్మీఓగా కూడా భాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయితే గూడూరులో ఉన్న విద్యా వనరుల కేంద్రం (ఎంఆర్‌సి) కార్యాలయంలో కాకుండా హైస్కూల్‌లో ఉన్న సమయంలో భాధిత ఉపాధ్యాయుడు అక్కడికి రావడం, ఎమ్మీఓ, స్కూల్ అసిస్టెంట్ అడిగిన లంచం డబ్బులు వారికి అక్కడే ఇవ్వడం, అదే సమయంలో ఎసిబి అధికారులు దాడులు చేసి లంచం తీసుకుంటున్న వారిని పట్టుకోవడం వంటి సంఘటనలు వెంటవెంటనే జరగడంతో అప్పటి వరకు ప్రశాంతంగా ఉన్న పాఠశాల ప్రాంగణంలో వాతావరణం ఒక్కసారిగా సీరియస్‌గా మారిపోయింది. ఈ హఠాత్ పరిణామంతో పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులందరు ఒక్కసారిగా అవాక్కయ్యారు. అక్కడ ఏం జరుగుతుందో తెలియని అయోమయంలో విద్యార్థులు చూస్తూ ఉండిపోయారు. ఇదిలా ఉండగా డిఇఓ రాజేశ్వర్‌రావును కూడా ఎసిబి అధికారులు సంఘటనాస్థలానికి పిలిపించి మాట్లాడారు. ఎసిబి విచారణ ప్రక్రియ బుధవారం సాయంత్రం వరకు కొనసాగింది.




ఎసిబికి పట్టుబడ్డ ఎంఈఓ, స్కూల్ అసిస్టెంట్




వివరాలు వెల్లడిస్తున్న ఎసిబి డిఎస్పి సాంబయ్య,




లంచం అడిగినదాని గురించి వివరిస్తున్న భాధిత ఉపాధ్యాయుడు

# జిల్లాలో కలెక్టర్ మార్క్‌పాలన..!

### అండగా ప్రజలు, అడ్డుగా అడ్డంకులు..!!
### ప్రజావాణిలో మానవత్వం –భరోసా కల్పించే నిర్ణయాలు
### అధికారుల సమన్వయం – పాలకుల అసంతృప్తి
### వివాదాలు.. సవాళ్లు..
### సుదీర్ఘ పాలన – సుస్థిర అభివృద్ధి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** తెలంగాణలోని జనగామ జిల్లా రాజకీయంగానే కాక, పరిపాలనా పరంగానూ ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమవుతోంది. జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి సందీప్‌కుమార్ ఝా తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. గతంలో రాజన్న సిరిసిల్ల వంటి జిల్లాల్లో పనిచేసిన అనుభవంతో జనగామలో పాలనను పరుగులు పెట్టిస్తున్నారు.

### ప్రజావాణిలో మానవత్వం.. భరోసా కల్పించే నిర్ణయాలు..:

కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పట్ల ప్రజల్లో నమ్మకం పెరగడానికి ప్రధాన కారణం ఆయన తీసుకుంటున్న తక్షణ నిర్ణయాలు. ఇటీవల జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యపై విన్నవించుకోవడానికి వచ్చిన చెరుకు సోమనర్సయ్య అనే రైతు చేతికి జెర్రికుట్టి వాపుతో ఉండటాన్ని గమనించిన కలెక్టర్ వెంటనే డీఎంహెచ్‌ఓను ఆదేశించి ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. ఈ చిన్నసంఘటన సామాన్య ప్రజల్లో ఆయనపై ఉన్న గౌరవాన్ని అమాంతం పెంచింది. సమస్య ఏదైనా, కలెక్టర్ దగ్గరకువెళ్తే పరిష్కారం లభిస్తుందనే ధీమా ప్రజల్లో కనిపిస్తోంది. దీంతో తాజా సోమవారం జరిగిన ప్రజావాణిలో ఏకంగా 280కి పైగా దరఖాస్తులు రావడం కలెక్టర్ పనితీరుకు నిదర్శనంగా నిలుస్తుంది.

### అధికారుల సమన్వయం.. పాలకుల అసంతృప్తి..:

జిల్లా యంత్రాంగంలో గతంలో ఉన్న నిస్తేజాన్ని తొలగించి, అధికారుల మధ్య సమన్వయాన్ని పెంపొందించడంలో కలెక్టర్ సఫలమయ్యారు. అయితే, నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయడం, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై కఠినంగా వ్యవహరించడం వంటి చర్యలు కొంతమంది స్థానిక పాలకులతోపాటు కొంతమంది అధికారులకు సైతం మింగుడు పడటం లేదు. రాజకీయ వర్గాల్లో అసంతృప్తి ఉన్నప్పటికీ, "పాలన సామాన్యుడి ముంగిట ఉండాలనే లక్ష్యంతో కలెక్టర్ ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా ఇందిరా మహిళాశక్తి వంటి పథకాల అమలులో పారదర్శకతకు ఆయన పెద్దపీట వేస్తున్నారు.

### వివాదాలు – సవాళ్లు..:

కలెక్టర్ పాలనలో కొన్నివివాదాలు కూడా చోటు చేసుకున్నాయి. కలెక్టరేట్ ఎదుటఉన్న వనిత టీస్టాల్ తొలగింపు వ్యవహారంలో ఒక దళిత మహిళ కలెక్టర్ కాళ్లు పట్టుకోవడానికి ప్రయత్నించడం, ఆమెపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుదాఖలు కావడం వంటి అంశాలు జిల్లాలో కలకలం రేపాయి. హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో ఈ వ్యవహారం ఇంకా సద్దుమణగలేదు. ఇటువంటి సంఘటనలు అధికారులపై వ్యతిరేకతను తెచ్చిపెట్టినప్పటికీ మెజారిటీ ప్రజలు మాత్రం కలెక్టర్ అభివృద్ధికాంక్షను సమర్థిస్తున్నారు.

### సుదీర్ఘ పాలన... సుస్థిర అభివృద్ధి..:

ప్రభుత్వ నిర్ణయాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, జిల్లాలోని ప్రతీ గ్రామానికి సంక్షేమ పథకాలు అందేలా కలెక్టర్ కార్యాలయం ప్రణాళికలు రూపొందిస్తోంది. రోడ్డు భద్రత (డీఆర్ఎస్‌సి), వైద్యం (ఎన్‌హెచ్ఎం), వ్యవసాయ (ఏటీఎంఎ) రంగాల్లో నియామకాలు, సమీక్షా సమావేశాలు నిరంతరం జరుగుతుండటమే ఇందుకు నిదర్శనం. అధికారుల నుంచి పూర్తిస్థాయి సహకారం అందేలాచూస్తూనే, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే వారిపై కఠినంగా ఉంటున్నారు. పాలనలో కఠినత్వంఉన్నా, అది ప్రజా ప్రయోజనం కోసమేనని మెజారిటీ జనగామవాసుల అభిప్రాయం. పాలకుల ఒత్తిళ్లకు లొంగకుండా, సామాన్య ప్రజలకు న్యాయం చేయడమే ధ్యేయంగా సాగుతున్న ఈ" మారుతున్న జనగామ పాలన" రాబోయేరోజుల్లో ఏ మలుపులు తిరుగుతుందో వేచిచూడాలి.



## జిల్లా కార్యదర్శి రవికి సన్మానం

**దుగ్గొండి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

మలిదశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రం సాధించేవరకు అలుపెరుగని పోరాటం చేసిన వెంకటాపురం గ్రామానికి చెందిన ఊరటి రవికి ఉద్యమకారుల ఫోరం వరంగల్ జిల్లా కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు సొంత గ్రామంలోని ప్రజలు ఘన సత్కారం చేసి సన్మానించారు. తెలంగాణ ఉద్యమ పోరాటంలో ఉద్యమకారులకు చాలా అన్యాయం జరిగిందని గ్రామ సర్పంచ్ పొగాకు శోభారాణి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ ఇంగోలి రాజేశ్వరరావు ప్రభుత్వ తీరుపై ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారుల ఫోరం (టఫ్) వ్యవస్థాపక అధ్యక్షులు చీమ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఊరటి రవికి వరంగల్ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు ఇవ్వడం సంతోషం అన్నారు. ఆనాడు నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష కొరకు ఉద్యమకారులు పోరాటం చేశారు. నేడు ఉద్యమకారుల కోసం వారి సంక్షేమం కోసం



ఉద్యమకారులే ఉద్యమకారుల ఫోరం స్థాపించుకొని వారి హక్కుల కోసం పోరాటం చేయడం అభినందనీయమని కానీ ప్రభుత్వం ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తానని ప్రత్యేక కమిటీ ద్వారా పెన్షన్ సౌకర్యం ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వ గుర్తింపు కార్డులు తదితర సంక్షేమ ఫలాలను అందిస్తానని ఇలా ఉద్యమకారుల జీవితాలతో ఆడుకోవడం సబబు కాదన్నారు. ఇప్పటికైనా ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలని గ్రామంలోని ప్రముఖులంతా డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో పోస్టల్ శాఖ రిటైడ్ ఎంప్లాయ్ కక్కెర్ల సాంబయ్య, గొర్కటి రాజు కుమార్, సొసైటీ మాజీ చైర్మన్ ఊరటి మహిపాల్ రెడ్డి, ముసుకు మధుకర్, గోనె రాజు తదితరులతో పాటు వెంకటాపురం గ్రామానికి చెందిన 100 మంది గ్రామ పెద్దలు ఇట్టి సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అనాథ వృద్ధులకు అన్నదానం



**దేవరుప్పుల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**

దేవరుప్పుల మండలంలోని సీతారాంపురం గ్రామ వీ.ఆర్.ఏ క్రీ.శే.మహమ్మద్ ఖాజాబీ ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకొని ఆమె కుటుంబ సభ్యులు గ్రామంలో ఉన్న అనాథ వృద్ధ ఆశ్రమం (ప్రేమ సదనం)లో వృద్ధులకు బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు మారోజు బ్రహ్మచారి, మారోజు సంతోష్, కుటుంబ సభ్యులు యాకూబ్ పాషా, ఆసియా, నజీర్‌మియా, ఖాజాబీ సోదరి హనుమకొండ, భువనగిరి సహృదయ స్వచ్ఛంధ సంస్థ నిర్వాహకులు యాకూబీ, చోటు తదితరులు పాల్గొన్నారు.

## సురక్షిత మాతృత్వమే లక్ష్యం



**రఘునాథపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**

ఆరోగ్యవంతమైన తల్లి ఆరోగ్యవంతమైన శిశువు గ్రామాభివృద్ధికి పునాది లాంటివారని మండేలగూడెం గ్రామ సర్పంచ్ డ్యాగల రాజశేఖర్ అన్నారు. బుధవారం రఘునాథపల్లి మండలం మండెలాగూడెం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలు 1, 2లో హెల్త్ సబ్ సెంటర్ ఆధ్వర్యంలో తల్లి, శిశు ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ డ్యాగల్ రాజశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతీగర్భిణీ మహిళ గర్భధారణ ప్రారంభ దశలోనే నమోదు చేసుకోవడం చాలా అవసరం అని, సమయానికి టిటి వ్యాక్సినేషన్ తీసుకోవడం ద్వారా తల్లి, శిశువును ప్రమాదాల నుంచి రక్షించవచ్చున్నారు. మొదటి మూడు నెలలలో ఫోలిక్ యాసిడ్ మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలని, తరువాత 180 ఐరన్, కాల్షియం టాబ్లెట్లు వాడటం ద్వారా రక్తహీనతను నివారించవచ్చని వివరించారు. పిల్లలకు సమయానికి టీకాలు వేయించడం, వారి ఎదుగుదలకు సరైన పోషకాహారం అందించడం తల్లిదండ్రుల బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొమురయ్య, గ్రామసెక్రటరీ రమేష్, ఆశ వర్కర్లు, అంగన్వాడి సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## నూతన జంటను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**దేవరుప్పుల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**

దేవరుప్పుల మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన దివంగత విఆర్ఏ ఖాజాబీ చిన్న కుమారుడు, బీఆర్ఎస్ పార్టీ మండల మైనార్టీ యువజన నాయకులు మహ్మద్ నజీర్ మియాకరిష్మా వివాహ వేడుకలకు బుధవారం రాష్ట్ర మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలఅధ్యక్ష, కార్యదర్శులు తీగల దయాకర్‌గౌడ్, చింతరవి, మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేష్, మాజీ జీసీసీ చైర్మన్ ధారావత్ గాంధీ నాయక్, దేవరుప్పుల మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏల సుందర్, నర్రా సోమశేఖర్, మహ్మద్ యాకుబ్ పాషా, సీతారాంపురం గ్రామపార్టీ అధ్యక్షుడు బస్వ వెంకన్న, వీరచారీ, పైండ్ల రవి, మండలయూత్ ఉపాధ్యక్షులు యాకూబ్, గ్రామపార్టీ కార్యదర్శి ఆవుల వీరన్న, గ్రామమాజీ ఉపసర్పంచ్ యాకూబ్‌పాషా, వార్డు సభ్యులు ఆఫీజా, దూడల కొమురయ్య, పార్టీ సీనియర్ నాయకులు గరిడె నరసింహా, కట్కూరి నర్సయ్య, బురాన్, లచ్చున్న, ఖాజాబీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 30క్వింటాళ్ల రేషన్‌బియ్యం పట్టివేత

**దేవరుప్పుల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**

దేవరుప్పుల మండలంలోని ధరావత్ తండా గ్రామంలో అక్రమంగా నిలువ ఉంచిన రేషన్‌బియ్యాన్ని దేవరుప్పుల పోలీసులు, డిటిసిఎస్ అధికారులు బుధవారంరాత్రి దాడులు జరిపి పట్టుకున్నారు. ఎస్ఐ ఊరసృజన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం తండాకు చెందిన ధరావత్ రాజేష్ అనేవ్యక్తి అక్రమంగా రేషన్ బియ్యాన్ని నిల్వచేశాడని పక్క సమాచారంతో అధికారులు వెళ్లిదాడులు జరిపారు. గ్రామానికి చెందిన భూక్యరాములు ఇంట్లో అక్రమంగా రాజేష్ అనేవ్యక్తి నిల్వ చేసిన 30క్వింటాళ్లు రేషన్ బియ్యాన్ని దేవరుప్పుల ఎస్ఐ సృజన్ కుమార్, జనగామ డిటిసిఎస్‌లు లచ్చు నాయక్, ఇట్టబోయిన శ్రీనివాస్, పోలీసు సిబ్బంది సంయుక్తంగా దాడి జరిపి పట్టుకున్నారు. పట్టుకున్న రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని స్థానికరేషన్ డీలర్ కున్సోత్ లక్ష్మీకి అప్పగించారు. ధరావత్ రాజేష్‌పై కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్సై సృజన్ కుమార్ మాట్లాడుతూ రాజేష్ అనే వ్యక్తి బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో అక్రమానికి పాల్పడ్డట్టు ఆయన వివరించారు. మండలంలో ఇంకా ఎవరైనా రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేస్తే చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.




## క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు



**దుగ్గొండి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ అన్నారు. మండలంలోని తొగర్రాయి పాఠశాలలో బుదవారం వార్షికోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. అనంతరం ఐదో తరగతి విద్యార్థులకు వీడ్కోల సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య, మధ్యాహ్నభోజనం, పాఠ్యపుస్తకాలు రవాణా సౌకర్యం, ఉపకార వేతనం ప్రభుత్వం అందిస్తుందన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, శోభారాణి, నీరజ, సౌమ్య, రాణి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితునికి పరామర్శ



**దుగ్గొండి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

మండలంలోని మర్రిపల్లి గ్రామానికి చెందిన బోయిని రవీందర్ అనారోగ్యంతో బాదపడుతుండగా బుదవారం నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించారు. ఉపసర్పంచ్ బోయిని రంజిత్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ, మండల నాయకులు బండారి ప్రకాష్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివాజీ, కుక్కముడి రాజేందర్, డ్యాగం రాణి, నర్సింగరావు, ఇట్టబోయిన ఐలయ్య, సాంబయ్య, గొర్రె రవి, సాదు నాగరాజు, పొన్నాల మైపాల్, వంగ రమేష్, కన్నెబోయిన సాయిలు, అల్లాపురం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేలా కృషి చేస్తా

**నెల్లికుదురు ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**



గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం కోసం తన వంతు కృషి చేస్తానని మండలంలోని మునిగలవీడు సర్పంచ్ బొల్లికొండ చైతన్య నాగరాజు అన్నారు బుధవారం ఆమె మాట్లాడుతూ పల్లె ప్రగతి కార్యక్రమంలో 99 రోజుల అభివృద్ధి ప్రణాళికలో భాగంగా గ్రామంలోని స్మశాన వాటికలో కంప చెట్లను తొలగించి చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా చేపిస్తున్నామని స్నానాల గదులు, నల్లాల మరమ్మతు, నీటి సౌకర్యం, కరెంటు, దహన సంస్కారాల ప్లాట్ ఫామ్ లు మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు ప్రభుత్వ సహకారంతో గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు




# అక్రమ గుడుంబా తయారీపై కొయ్యూరు పోలీసుల మెరుపు దాడి

**30 లీటర్ల గుడుంబా స్వాధీనం**

**ఇద్దరు నిందితులపై కేసు నమోదు**

**కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ వెల్లడి**

మల్హార్ రావు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

మండలంలోని కొయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల కొండం పేట గ్రామంలో అక్రమంగా గుడుంబా తయారు చేస్తున్న స్థావరాలపై జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు బుధవారం కొయ్యూరు పోలీసులు ప్రత్యేక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో గ్రామానికి చెందిన కొరకాని సమ్మయ్య, చీర్ల



రాజేశ్వరి అనే వ్యక్తులు అక్రమంగా గుడుంబా తయారు చేస్తుండగా పట్టుకొని వారి వద్ద నుండి 30 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నారు.మరియు సుమారు 650 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. పట్టుబడిన ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేయడం జరిగిందని కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అక్రమ గుడుంబా తయారీ మరియు విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.ప్రజలు ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు.

## చిక్సిత నిమిత్తం ఎల్ఓసి అందజేత

**రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు**

మల్హార్ రావు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



మండలంలోని నాచారం గ్రామానికి చెందిన సామల లత ఇటీవల అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థిక సహాయం కోసం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను సంప్రదించగా వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వైద్య ఖర్చుల నిమ్మిత్త వీరికి 2 లక్షల 75 వేల ఎల్ఓసి మంజూరు చేయించారు. బుధవారం మంత్రి శ్రీధర్ బాబు వ్యక్తిగత సహాయకులు హైదరాబాదులోని క్యాంపు కార్యాలయంలో ఎల్ఓసి మంజూరు పత్రాన్ని సామల లత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపద సమయంలో ఎల్ఓసి మంజూరు చేయించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## పాము కాటుకు గురైన మహిళను పరామర్శ

మల్హార్ రావు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



మండలంలోని పెద్ద తుండ్ల గ్రామానికి చెందితొగరీ మల్లీశ్వరి అనే మహిళ వ్యవసాయ కూలీ పనులు చేస్తుండగా పాము కాటుకు గురై జిల్లా కేంద్రమైన భూపాలపల్లి లోని వంద పడకల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇట్టి విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ బండారి నరసింగం బాధిత మహిళను పరామర్శించి ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. వారి వెంట ఉప సర్పంచ్ తాళ్ల రవీందర్ ,వార్డు సభ్యులు తాటికొండ కేశవ చారీ,గ్రామ పెద్దలు చంద్రునాయక్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యం

**సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కొండగొర్ల బాపు**

మహాముత్తారం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



మండల కేంద్రమైన మహాముత్తారం గ్రామంలో బుధవారం బడిబాట కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కొండగొర్ల బాపు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేరు ప్రభాకర్ ఇతర ఉపాధ్యాయులతో కలిసి గ్రామంలో ఇంటింటికీ తిరిగి సర్వే చేపట్టారు. బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి, వారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కొండగొర్ల బాపు మరియు హెచ్ఎం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నేడు సర్కారు బడులు రూపుదిద్దుకుంటున్నాయని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల కోసం తల్లిదండ్రులు క్యూ లైన్లలో నిలబడుతున్నారని, మన పాఠశాలలను కూడా అదే స్థాయికి తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని వారు వివరించారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలను వినియోగించుకుని పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, అపర్ణ, అనిల్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమ్మె

భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 08, ప్రభాతవార్త:

భూపాలపల్లి విద్యుత్ డివిజన్ కార్యాలయం వద్ద నిర్వహించిన నిరవేదిక సమ్మెలో ఆర్టిజన్ అన్ మ్యాన్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ సమ్మెకు కార్మికుల నుంచి విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో టీవీఏఈ జేఏసీ రాష్ట్ర చైర్మన్ సతీష్ రెడ్డి, కోచైర్మన్ శ్రీధర్ గౌడ్, హనుమకొండ సర్కిల్ చైర్మన్ కోరుకోప్పుల రాంబాబు, ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ సలీమ్, కన్వీనర్ యాళ్ల సురేందర్ రెడ్డి, ఉబ్బని వెంకటస్వామి, నాగుల తిరుపతి రెడ్డి, కన్వీనర్లు మోత్కూరి కోటి, తిప్పరపు రాజు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.ఈ నిరవేదిక సమ్మెకు 1104 యూనియన్ జనరల్ సెక్రటరీ పూర్తి మద్దతు ప్రకటించారు. ఆర్టిజన్ కార్మికులకు విద్యార్హతల ఆధారంగా కన్వర్షన్ చేయాలని ప్రభుత్వం మేనేజ్మెంట్‌ను డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా, 327, 1104, సిఐటియు సిఐటీయు టీఆర్ కేవీఎస్ సహ మొత్తం 10 సంఘాలు ఈ సమ్మెకు మద్దతు తెలిపారు 1104 సంఘం తరఫున కూడా సమ్మెలో ప్రత్యక్షంగా పాల్గొంటామని హామీ ఇచ్చారు.మొదటి రోజు సమ్మె విజయవంతం కావడంతో కార్మికులు ఉత్సాహంగా స్పందిస్తూ, తమ డిమాండ్లు నెరవేరే వరకు సమ్మెను విరమించబోమని స్పష్టం చేశారు. ప్రతి కార్యక్రమంలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు




## మండలంలో జోరుగా ఇసుక అక్రమ రవాణా...?

మహాముత్తారం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



మండలంలోని వివిధ గ్రామాల పరిసరాల వాగుల నుండి గత కొన్ని రోజులుగా అక్రమంగా ఇసుక రవాణా నడుస్తోందన్నారు. సంబంధిత అధికారులు దీనిని పట్టించుకోవడం లేదని బీజేపీ మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్ ఓపెన్‌గా ఆరోపించారు.



**అధికారుల అశ్రద్ధకు బీజేపీ నేత ఆగ్రహం....!**

సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ, అక్రమ రవాణాను అడ్డుకోలేకపోతున్నారని అయన అన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అధికారులు పట్టించుకోకపోవడం అనుమానాస్పదమని తెలిపారు.

**దారులు గుంటల మయం...**

తిరిగె దారులు గుంటల మయంగా మారాయని, మండల సంబంధిత అధికారికి ఎన్ని సార్లు విన్నావు అని చెప్పినా పట్టించుకోవడం లేదని అయన ఆరోపించారు. ఇసుక అక్రమ దారులకు వక్కసు పలుకుతున్నట్లు కనిపిస్తోందని అన్నారు.

**ఉన్నతాధికారులకు ఫిర్యాదు, హెచ్చరిక**

ఉన్నత అధికారులను ఈ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇసుక అక్రమ వ్యాపారాన్ని అరికట్టకపోతే ఆందోళనలు చేపడతామని బీజేపీ మండల అధ్యక్షుడు హెచ్చరించారు.

# అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలు బాలింతలు భోజనం చేయాలి**

**బాలింతల బాగు కోసం ఆరోగ్య లక్ష్మి కమిటీ**

మహాదేవపూర్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం పరిధిలో ఆరు అంగన్వాడీ కేంద్రాల ఆరోగ్య లక్ష్మి కమిటి సభ్యులను కాళేశ్వరం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎన్నుకున్నారు. కాళేశ్వరం సర్పంచ్ మోహన్ రెడ్డి, మహాదేవపూర్ ఐసిడియస్ సూపర్వైజర్ స్పందన సమక్షంలో



సర్పంచ్, వార్డ్ సభ్యులను చైర్ పర్సన్ గా, 7 నెలల గర్భిణీ నుండి 3 సం పిల్లల తల్లులు, 3 6 సం పిల్లల తల్లులు, సైన్స్ టీచర్, రిటైర్డ్ ఉద్యోగులు, వివో సభ్యులు, కిషోర బాలిక, ఆశ వర్కర్, కన్వీనర్ అంగన్వాడీ టీచర్ తో కూడిన 11 మంది సభ్యులను కమిటీగా సెంటర్ వారీగా ఎన్నుకోవడం జరిగింది. సర్పంచ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ... అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న సేవలన్నింటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గర్భిణీ, బాలింతలు అంగన్వాడీ కేంద్రానికి వచ్చి భోజనం చేయాలని వారు కోరారు. సూపర్వైజర్ స్పందన మాట్లాడుతూ... అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న అనుబంధ పోషకాహారం, పూర్వ ప్రాథమిక విద్య, గ్రోత్ మానిటరింగ్, ఆరోగ్య సేవలు మొదలగు సేవల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్, వార్డ్ సభ్యులు రేవెల్లి రాకేష్, నిట్టూరి మహేష్, పానెం సంతోష్, విజయలక్ష్మి ,రమాదేవి, ప్రభుత్వ ఉపాధ్యాయునీలు, ఆశా వర్కర్స్, అంగన్వాడీ టీచర్స్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# జనగామలో పసికందు కిడ్నాప్‌యత్నం

- కిడ్నాపర్ ఆటోను వెంబడించి పట్టుకున్న తండ్రి
- ఎంసీహెచ్‌లో సిబ్బంది నిర్లక్ష్యంపై ఆగ్రహం

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లా మాతా శిశు ఆరోగ్యకేంద్రం (ఎంసీహెచ్)లో బుధవారం రాత్రి చోటుచేసుకున్న పసికందు కిడ్నాప్ యత్నం కలకలం రేపింది. సినిమా ఫక్కీలో జరిగిన ఈ ఛేజింగ్‌లో బిడ్డతండ్రి సాహసోపేతంగా వ్యవహరించి కిడ్నాపర్‌ను పట్టుకున్నారు. సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.... సిద్దిపేట జిల్లా మద్దూర్ మండలం సలక్‌పూర్ గ్రామానికి చెందిన కరుణాకర్ – కీర్తన దంపతులకు ఈ నెల 2వ తేదీన మగబిడ్డ జన్మించాడు. శిశువుకు స్వల్పంగా పచ్చకామెర్లు (జాండీస్) ఉండటంతో ఆసుపత్రిలోని ఎస్ఎన్‌సీయు (స్పెషల్ న్యూబర్న్ కేర్ యూనిట్) విభాగంలో చికిత్స అందిస్తున్నారు. ఇది గమనించిన రఘునాథపల్లి మండలానికి చెందిన జ్యోతి అనే మహిళ తనను శిశువుతల్లిగా నమ్మబలికి వార్డులోకి ప్రవేశించింది. సిబ్బంది కళ్లుగప్పి పసికందును ఎత్తుకుని ఆటోలో



పరారయ్యేందుకు ప్రయత్నించింది.

**– సినిమాను తలపించిన ఛేజింగ్...:**

తన బిడ్డ కనిపించకపోవడంతో అప్రమత్తమైన తండ్రి కరుణాకర్ వెంటనే ఆసుపత్రి సిబ్బంది సాయంతో కిడ్నాపర్ వెళ్తున్న ఆటోను వెంబడించారు. జనగామ శివారులోని షామీర్‌పేట వరకు సుమారు కిలోమీటర్ల మేర వెంబడించి కిడ్నాపర్‌ను పట్టుకున్నారు. నిందితురాలిని పట్టుకుని స్థానికులు దేహశుద్ధి చేయగా, ఆమెతో ఉన్న మరో మహిళ పరారైంది. అనంతరం నిందితురాలిని పోలీసులకు అప్పగించారు.

**– సిబ్బంది నిర్లక్ష్యంపై ఆగ్రహం.. పోలీసుల**



**విచారణ..:**

అత్యంత రక్షణ ఉండాల్సిన ఎస్ఎన్‌సీయు వార్డులోకి గుర్తుతెలియని వ్యక్తులువచ్చి బిడ్డను తీసుకెళ్తుంటే సెక్యూరిటీ సిబ్బంది ఏం చేస్తున్నారని బాధితులు, స్థానికులు మండిపడుతున్నారు. గతంలోనూ ఇక్కడ భద్రతాలోపాలు ఉన్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితురాలు జ్యోతిని అదుపులోకి తీసుకున్నారు. ఆస్పత్రిలో సీసీటీవీ పుటేజిని పరిశీలిస్తున్నారు. తప్పించుకున్న రెండో మహిళకోసం పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం శోచనీయం

## దగ్గుల శ్రీనివాసరెడ్డి

తల్లాడ, ఏప్రిల్ 08, ప్రభాతవార్త

రబీ సీజన్‌లో వేలాది ఎకరాల్లో పండించిన వరి అమ్మకానికి సిద్దంగా



ఉన్నా ప్రభుత్వం నేటి వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం పట్ల బీఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు, ప్రముఖ రైతు దగ్గుల శ్రీనివాసరెడ్డి తీవ్ర అభ్యంతరం తెలిపారు. వరి కు తల్లాడ మండలం కేంద్ర బిందువు కాగా గతంలో మండలంలో 12 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా నేటి వరకు ఒక్క ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయకపోవడం శోచనీయం అన్నారు. రబీలో వేసిన వరి పంటకు సక్రమంగా నీరు రాకపోగా, పంట దిగుబడి కూడా తగ్గిందని, అయినా వ్యవసాయాన్నే నమ్ముకున్న రైతు వరి పంట వేయగా పెట్టుబడులు కూడా రాని పరిస్థితి నెలకొనగా విక్రయించడం కోసం నేటి వరకు డిసిఎంఎస్, సివిల్ సప్లై అధికారులు కూడా కొనుగోలు కేంద్రాలపై శ్రద్ధ చూపకపోవడం పట్ల ధ్వజమెత్తారు. వాతావరణంలో మార్పు వచ్చి వర్షం పడుతుందనే భయంతో రైతు కల్లాల వైపు చూస్తుండగా ఖాళీ జాగా కనిపిసేనత ధాన్యం ఆరబోయగా ఏప్రిల్ నెల ఆరంభం నాటికి కూడా కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంపై ప్రభుత్వానికి రైతుల పట్ల ఎంత చిత్త శుద్ధి ఉందో అర్ధమవుతోందని, ఇప్పటికైనా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళనకు సిద్దమవుతాయని శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. ఇదిలా ఉండగా మొక్కజొన్న కూడా మండలంలో వేలాది ఎకరాల్లో సాగు చేశారని వారి పరిస్థితి కూడా దయనీయంగా ఉందని వాపోయారు.

## అన్నారుగూడెంలో ఇందిరమ్మ ఇళ్ళ కోసం దరఖాస్తుల స్వీకరణ



తల్లాడ, ఏప్రిల్ 08, ప్రభాతవార్త

మండల పరిధిలోని అన్నారుగూడెంలో గ్రామపంచాయతీలో సర్పంచ్ గొడ్ల ప్రభాకరరావు ఇల్లు లేని లబ్దిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ నెలలో రెండో దఫా ఇందిరమ్మ ఇళ్ళు మంజూరుచేస్తామని ప్రచారం చేస్తున్న నేపథ్యంలో సర్పంచ్ గ్రామపంచాయితీలోనే గ్రామసభ ఏర్పాటు చేసి అర్హులైన లబ్దిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామంలో గ్రామసభ నిర్వహించి అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకటేశ్వర్లు, పి. రమేష్, సైదమ్మ, పాల్గొన్నారు.

## గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

నెల్లికుదురు ఏప్రిల్ 8 ప్రభాతవార్త :



తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు అయిన సంఘటన బుధవారం మండలంలోని శ్రీ రామగిరి గ్రామంలో చోటు చేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన డోనికని పెద్ద నరసయ్య తన వృత్తిలో భాగంగా ఉదయం కళ్ళు తీయడానికి చెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడిపోయాడు దీంతో ఆయన తలకు తీవ్ర గాయాలు కాగా అటుగా వెళ్తున్న వారు గమనించి వెంటనే 108 కు సమాచారం అందించారు తక్షణమే స్పందించిన పైలట్ ప్రశాంత్ ఈఎంటి మల్లేష్ సంఘటన స్థలానికి చేరుకొని హుటా హుటిన మెరుగైన వైద్యం కోసం నరసయ్యను మహబూబాబాద్ జనరల్ ఆసుపత్రికి తరలించారు

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



నెల్లికుదురు ఏప్రిల్ 8 ప్రభాతవార్త :

వివిధ అనారోగ్య కారణాలవల్ల చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధి దారులకు మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కుల ను బుధవారం ఆలేరు గ్రామ సర్పంచ్ నాయిని పద్మ సత్యపాల్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు చెక్కులు అందుకున్న వారిలో ఈర్ల వెంకటలక్ష్మి రూ" 28,000, వారణాసి వాసు రూ" 20000 మంద నరేష్ రూ" 16000 మహమ్మద్ ఆసియా రూ" 28000 ఉన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గన్న హరీష్ వార్డు సభ్యులు పోతరాజు నరేష్, షేక్ అక్సర్ గౌస్, ఎడెల్లి వెంకట మల్లు, నాయకులు మల్లేశం, నరసయ్య, ఉప్పలయ్య, యుగంధర్, సురేష్, శ్రీరామ్, సుధాకర్, లక్ష్మీనారాయణ ఉన్నారు

## దశదిన కర్మలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు.

మహాముత్తారం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

మహాముత్తారం మండలం జీలపల్లి (లింగాపూర్) గ్రామానికి చెందిన



కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు అనుప వెంకటయ్య మాతృమూర్తి అనుప లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. బుధవారం నిర్వహించిన ఆమె దశదిన కర్మ (దినకర్మ) కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని నివాళులర్పించారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ ఇనుకొండ వెంకట్ రెడ్డి ఆదేశాల మేరకు జీలపల్లి సర్పంచ్ కొడిప రాజు ఆధ్వర్యంలో నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు పంపిన 25 కిలోల బియ్యాన్ని మృతురాలి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జీలపల్లి ఉప సర్పంచ్ కుమ్మం రజిత రాజు, వార్డు మెంబర్లు ఇనుముల మధుకర్, చిడం రమేష్, మాజీ వార్డు మెంబర్లు తడండ్ల భాస్కర్, ఇనుముల గట్టక్క రాజయ్య, సీనియర్ నాయకులు కరివేద సుధాకర్, పున్నం లచ్చయ్య అలాగే యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సిగినేని విశ్వనాథ్, నాయకులు రెడ్డి నారాయణ, మేడిపల్లి సంబరాజ్, గావిడి నరేష్, రహిమత్ తదితరులు పాల్గొని లక్ష్మి గారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

## తల్లాడలో పట్టపగలు చోరీ

## ఐదున్నర తులాల బంగారం, రూ. 30 వేల నగదు, పట్టీలు చోరీ



తల్లాడ, ఏప్రిల్ 08, ప్రభాతవార్త

తల్లాడ పట్టణంలోని గొల్లగూడెం వెళ్ళే రహదారిలో ఒక ఇంట్లో పట్టపగలే దొంగలు ఐదున్నర తులాల బంగారం, రూ. 30 వేల నగదు, 25 తులాల వెండి పట్టీలను దొంగలు ఇంట్లో తాళం పగలగొట్టి చోరీకి పాల్పడ్డ సంఘటన సంచలనం కలిగించింది. తల్లాడ పోలీస్‌స్టేషన్‌కు కిలో మీటర్ దూరంలో షేక్ జమాల్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగలు బీరువా తాళం పగలగొట్టి నగదు, బంగారం, వెండి పట్టీలు చోరీకి పాల్పడ్డారు. జమాల్ కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తుండగా తల్లి రోజు వారి కూలీ పనిచేసుకుంటూ కాలం గడుపుతోంది. ఈ విషయం చుట్టు పక్కల వారికి తెలియడంతో ఒక్కసారే ఖంగు తిన్నారు. విషయం తెలిసిన వెంటనే తల్లాడ ఎస్సై బి. వెంకటేష్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

తల్లాడ, ఏప్రిల్ 08, ప్రభాతవార్త

విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ట్రేడ్ యూనియన్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి డి. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8 నుండి సమ్మె చేస్తున్న నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశారు. లేని యెడల పోరాటాలకు సిద్దమవుతామని అన్నారు.

## సురక్షిత మాతృత్వంపై అవగాహన

లింగ నిర్ధారణకు కఠిన చర్యలు.





**ములుగు, జిల్లా బ్యూరో ప్రభాత వార్త,ఏప్రిల్ 8:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యక్రమంలోని హెల్త్ వీక్ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో "సురక్షిత మాతృత్వం లింగ నిర్ధారణ నిరోధక చట్టం" పై వర్క్‌షాప్ నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. గోపాల్‌రావు మాట్లాడుతూ, ప్రమాద సూచికలు ఉన్న గర్భిణీలను ముందుగానే గుర్తించి ప్రత్యేక వైద్య సేవలు అందిస్తే తల్లి, శిశు మరణాలను తగ్గించవచ్చన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే ప్రైవేట్ ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని, రిజిస్ట్రేషన్ రద్దుతో పాటు చట్టపరమైన శిక్షలు తప్పవని హెచ్చరించారు. గర్భిణీలు మూడు వారాల్లోపు నమోదు చేసుకుని, క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రక్తహీనత ఉంటే ఐరన్ మాత్రలు, పోషకాహారం తీసుకోవాలని, మధుమేహం, రక్తపోటు, థైరాయిడ్, మలేరియా, టిబి వంటి సమస్యలు ఉంటే నిపుణుల పర్యవేక్షణలో చికిత్స తీసుకోవాలన్నారు. అత్యవసర సమయంలో 108, గర్భిణీ పరీక్షలకు 102 వాహనాలను వినియోగించుకోవాలని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడి కేంద్రాల ద్వారా పోషకాహారం, టీకాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని సూచించారు. జీజీహెచ్ సూపరింటెంట్ డా. చంద్రశేఖర్ మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ ప్రాధాన్యతను వివరించారు. శాశ్వత పద్ధతుల్లో పురుషులకు వాసెక్టమీ, మహిళలకు ట్యూబెక్టమీ ఉంటాయని, తాత్కాలిక పద్ధతుల్లో ఓరల్ పిల్స్, ఇంజెక్షన్లు ఉపయోగ పడతాయని తెలిపారు.స్త్రీ వైద్య నిపుణురాలు డా. ఉషారాణి మాట్లాడుతూ ప్రమాద సూచికలు ఉన్న గర్భిణీలను సమయానికి ఉన్నతశ్రేణి ఆసుపత్రులకు తరలించాలన్నారు. గుండె సంబంధిత వ్యాధులతో బాధపడే గర్భిణీలు ముందస్తుగా వైద్యుల పర్యవేక్షణలో ఉండాలని సూచించారు. ప్రసూతి అనంతర వైద్య సేవలపై డా. నిరంజని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు డా. శ్రీకాంత్, డా. నాగ అనేష్, డా. రంజిత్, మాస్ మీడియా అధికారి సంపత్, సూపర్వైజర్ వెంకట్‌రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, ములుగు మెడికల్ కాలేజ్, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా గుడ్ల దేవేందర్

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఏప్రిల్ 8:**




ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడ్ల దేవేందర్ ను నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్సీ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంలో ఏటూర్ నాగారం మండలం నుండి మరో నలుగురికి చోటు కల్పించారు. ఎండి ఖలీల్ ఖాన్ ను సెక్రటరీగా, ముక్కెర లాలయ్య ,మడుగూరి ప్రసాద్ చింత రమేష్ లను ఎగ్జిక్యూటివ్ మెంబర్ లుగా నియమస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా గుడ్ల దేవేందర్ మాట్లాడుతూ ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంలో సముచిత స్థానం కల్పించిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గార్లకు మరియు తమ ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకంతో జనరల్ సెక్రటరీగా నియమించడంతో తనకు మరింత బాధ్యత పెరిగిందని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని , మంత్రి సీతక్క ఆశీస్సులతో మండల అభివృద్ధికి ,కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## అంతర్రాష్ట్ర వరి ధాన్యం చెక్ పోస్ట్ ప్రారంభం

ప్రభాతవార్త వాజేడు





అంతరాష్ట్ర వరి ధాన్యం చెక్ పోస్ట్ ను బుధవారం ములుగు జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి చెరుకూరు లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రము నుండి సరి రాష్ట్ర సరిహద్దుల వద్ద వరి అక్రమ రవాణాను నివారించడం, ధాన్యం కొనుగోలు మరియు రవాణాపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగించడం, రైతుల ప్రయోజనాలను పరిరక్షించడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని తెలిపారు. ములుగు జిల్లా పౌరసరఫరాల అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సైని మాట్లాడుతూ యాసంగి( రబీ )2025 26 సీజన్ ప్రారంభమైన సందర్భంగా ఇతర రాష్ట్రాల (ఛత్తీస గఢ్ రాష్ట్రం బీజాపూర్, సుకుమ ) నుండి ములుగు జిల్లాకు వచ్చే వరి ధాన్యం తనిఖీ చేయుటకు గాను అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను ములుగు జిల్లా వాజేడు మండలం చెరుకూరు గ్రామము నందు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా పౌరసరఫరాల కార్పొరేషన్ మేనేజర్ ఎస్ కృష్ణవేణి, వాజేడు తహాశీల్దార్ శ్రీనివాస్, సివిల్ సప్లైస్ డిప్యుటి తహాశీల్దార్ విజయ్ కుమార్, వాజేడు డిప్యూటి తహాశీల్దార్ రాంసింగ్ ఇతర రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

సర్పంచ్ భూక్య సుమలత పసర పంచాయతీ



**గోవిందరావుపేటప్రభాత వార్త** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని పసర సర్పంచ్ భూక్య సుమలత అన్నారు. బుధవారం పస్రా4 అంగన్వాడి కేంద్రంలో గ్రామ సర్పంచ్ సుమలత ఆధ్వర్యంలో అంగన్వాడి స్థాయి పర్యవేక్షణ మరియు సహాయక కమిటీ(ఏ ఎల్ ఎం ఎస్ సి) సమావేశము ఏర్పాటు చేసుకోనైనది సమావేశంలో గర్భిణీ బాలింతలు, పిల్లల తల్లిదండ్రులకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవల గురించి తెలియజేయడమైనది. ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అంగన్వాడి సేవలు ఉపయోగించుకోవాలని, బరువు తక్కువ పిల్లలకు తప్పకుండా అంగన్వాడి ద్వారా సరఫరా అయ్యే పౌష్టికాహారాన్ని తినిపించాలని సూచించనైనది మూడు సంవత్సరాల నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని చర్చించనైనది అంగన్వాడి కేంద్రం బలోపేతం కావడం కోసం ఏ ఎల్ ఎం ఎస్ సి సహాయంగా ఉంటుందని చర్చించుకోనైనది. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ ఆర్. శారద, అంగన్వాడి టీచర్ పద్మారాణి, ఆశ వర్కర్ శ్యామల , ఆయా రాజ్యం మరియు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ సమ్మెకు ఏఐటీయూసీ, ఏఐసిటియు మద్దతు

**ఏప్రిల్ 08, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :** తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం 0804 2026 ఉదయం 9:00 గంటల నుండి హనుమకొండలోని నక్కలగుట్ట విద్యుత్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె ప్రారంభమైంది. విద్యుత్ సంస్థల్లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికుల దీర్ఘకాలిక డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నిరవధిక సమ్మె బుధవారం నుంచి కొనసాగిస్తున్నారు. ఈ సమ్మెకు మద్దతు ఇస్తున్నట్లు హనుమకొండ జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షులు వేల్పుల సారంగపాణి యాదవ్ అన్నారు. బుధవారం సమ్మె చేస్తున్న ఆర్టిజన్ ఎంప్లాయిస్ యూనియన్ కు మద్దతు తెలుపుతూ ప్రభుత్వం విద్యుత్ ఉద్యోగుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మె ద్వారా క్రింది డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థల్లో ఖాళీల భర్తీ, ఆధునికీకరణ, ఓ అండ్ ఎం ఒప్పందాలు రద్దు చేయాలని. పీస్ రేట్ వ్యవస్థను పెంచి, బి.వీ.వ్ని.11ని పూర్తిగా అమలు చేయాలని 2026 పిఆర్సి ని అమలు చేసి, ప్రభుత్వ ఉద్యోగుల తో సమానమైన ప్రయోజనాలు అందించాలని, ఇతర దీర్ఘకాలిక సమస్యలను తక్షణం పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు ఏఐసిటియు జిల్లా కార్యదర్శి ఎమ్మెస్ రావు, ఎం సి పి ఐ (యు) జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్ రెడ్డి తదితరులతోపాటు ఏఐటియుసి, సిఐటియు, ఏ.ఐ.సి.టి.యు, సిపిఐ, సిపిఎం, ఎం.సి.పి.ఐ (యు) సహా వివిధ ట్రేడ్ యూనియన్లు, పార్టీలు పూర్తి మద్దతు తెలిపాయి. సమ్మెలో రాపాక రవీందర్, వడ్డేపల్లి శ్రీనివాస్, ఎన్. మానస, దివ్య. జ్యోతి, కవిత, కృష్ణవేణి, జి. కుమారస్వామి, ఎం. బిక్షపతి, శ్రీధర్, ఆర్. చలపతి ( టీజీ ఎన్పీడీసీఎల్ నాయకులు ) తదితరులు పాల్గొన్నారు.

## జనాభా లెక్కలు 2027 ఎమ్మార్వో ఎంపీడీవోతో సమీక్ష సమావేశం

రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 8



రాయపర్తి తహసిల్దార్ కార్యాలయమును జిల్లా రెవెన్యూ అధికారి శ్రీమతి విజయలక్ష్మి సందర్శించి, జనాభా లెక్కల సర్వే 2027 గురించి తహసిల్దార్ గారి కార్యాలయంలో మండల తహసిల్దార్ శ్రీ ఎం శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ కిషన్ నాయక్ మరియు మండల విద్యాధికారి శ్రీ శ్రీనివాస్, ఎంపీఎస్ఓ శ్రీ కళ్యాణ్, మండల సర్వేయర్ శ్రీ వీరస్వామి, గిర్ధవార్లు శ్రీ చంద్రమోహన్, శ్రీమతి సంధ్యారాణి తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ జనాభా లెక్కల సర్వేకు కావలసిన ఎనిమరేటర్లు, సూపర్వైజర్లు జనాభా ప్రాతిపదికన త్వరగా నియమించి వారికి శిక్షణా తరగతులు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అన్ని శాఖల సమన్వయంతో ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

# వైకల్యాన్ని జయించి.. ఆన్‌లైన్ కోర్సుల్లో సెంచరీ కొట్టిన విద్యార్థి..!



**100 ఆన్‌లైన్ సర్టిఫికెట్లు సాధించిన పదో తరగతి విద్యార్థి చీమల కౌశిక్**

**ప్రోత్సహించిన ఉపాధ్యాయుడు బొల్లం సతీష్‌ను, విద్యార్థిని అభినందించిన హెచ్ఎం సోమలింగం**

**కాటారం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త** నేటి ఆధునిక యుగంలో మొబైల్ ఫోన్ వాడకం అనివార్యమైంది. అయితే చాలామంది యువత, విద్యార్థులు స్మార్ట్‌ఫోన్‌ను వినోదం కోసం, అనవసర విషయాల కోసం వాడుతూ సమయాన్ని వృథా చేసుకుంటున్నారు. కానీ, కాటారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఓ విద్యార్థి మాత్రం మొబైల్‌ను జ్ఞాన సముపార్జనకు వారధిగా మార్చుకున్నాడు. తన వైకల్యాన్ని అడ్డురానివ్వకుండా ఆన్‌లైన్ కోర్సులు, క్విజ్ పోటీల్లో ఏకంగా 100 సర్టిఫికెట్లు సాధించి అందరినీ అబ్బురపరిచాడు. వివరాల్లోకి వెళ్తే.. కాటారం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న చీమల కౌశిక్ ఒక ప్రత్యేక అవసరాలు గల విద్యార్థి. తన



మూడవ ఏట నుండే ఒక అంతుచిక్కని వ్యాధి కారణంగా వైకల్యంతో బాధపడుతున్నాడు. శారీరక ఇబ్బందులు ఉన్నప్పటికీ, చదువులో కౌశిక్ ఎంతో చురుకైనవాడు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు అదే పాఠశాల ఉపాధ్యాయుడు బొల్లం సతీష్ ఆన్‌లైన్ కోర్సులు మరియు క్విజ్‌ల గురించి అవగాహన కల్పించారు. ఉపాధ్యాయుడి ప్రోత్సాహంతో కౌశిక్ ఆన్‌లైన్ విద్యపై మక్కువ పెంచుకున్నాడు. సతీష్ మాస్టారు ఎప్పటికప్పుడు సందేహాలను నివృత్తి చేస్తూ అండగా నిలవడంతో, కౌశిక్ కేవలం పది నెలల కాలంలోనే వివిధ జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఆన్‌లైన్ కోర్సులు మరియు క్విజ్ పోటీల్లో పాల్గొని 100 సర్టిఫికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. కౌశిక్ సాధించిన ఈ అరుదైన ఘనతను గుర్తించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమలింగం, సహచర ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థిని, అతడిని వెన్నంటి ప్రోత్సహించిన ఉపాధ్యాయుడు బొల్లం సతీష్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. వైకల్యం అనేది శరీరానికే కానీ ప్రతిభకు కాదని కౌశిక్ నిరూపించాడు. పట్టుదల ఉంటే ఆన్‌లైన్ వేదికలను ఉపయోగించుకుని ఎంతటి జ్ఞానాన్నైనా సంపాదించవచ్చని, కౌశిక్ మిగతా విద్యార్థులకు రోల్ మోడల్‌గా నిలిచాడని కొనియాడారు. తమ కుమారుడి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన ఉపాధ్యాయ బృందానికి కౌశిక్ తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు.

# కాటారం మండలంలో సేఫ్ మదర్ హుడ్ డే...

**తల్లి ఆరోగ్య అవగాహన కార్యక్రమం విజయవంతం**



**కాటారం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కాటారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు ఆరోగ్య ఉపకేంద్రాల్లో సేఫ్ మదర్ హుడ్ డే (తల్లి ఆరోగ్య సంరక్షణ) అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ ఎం. మోనిక గర్భవతులకు మరియు బాలింతలకు తీసుకోవలసిన జాగ్రత్తలు, పౌష్టికాహారం, మందుల వాడకం, రిజిస్ట్రేషన్ వివరాలు వివరించారు. ఈ కార్యక్రమం మాతాశిశు సంరక్షణలో ముఖ్యమైనదని, ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగమని తెలిపారు. తల్లి ఆరోగ్య జాగ్రత్తలు గర్భవతి అయిన రోజు నుంచి మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, వైద్యుల సూచనల మేరకు మందులు వాడాలి అని డాక్టర్ మోనిక సూచించారు. గర్భం తెలిసిన వెంటనే 12 వారాల్లోపు మహిళా హెల్త్ అసిస్టెంట్ల దగ్గర రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. వేసవి కాలంలో ఎండలో తిరగకూడదని, గర్భవతులు, పాలిచ్చే తల్లులు, చంటి పిల్లలను ఎండలో తిప్పకూడదన్నారు. డిహైడ్రేషన్ నివారణకు ప్రభుత్వ ఓఆర్ ఎస్ ప్యాకెట్లు (సబ్‌సెంటర్లు, పీహెచ్ సీ లలో అందుబాటులో ఉన్నవి) వాడాలని, బయటి ఓఆర్ ఎస్ లు వాడకూడదని హెచ్చరించారు. శిశు టీకాలు మరియు కుటుంబ నియంత్ర ణడెలివరీ తర్వాత పిల్లలకు టీకాలు క్రమం తప్పకుండా వేయించాలన్నారు. డాక్టర్ మోనిక పిల్లల టీకాలు ఏ వ్యాధుల నుంచి రక్షిస్తాయో పూర్తి అవగాహన కల్పించారు. కాన్పు మధ్య కనీసం 3 సంవత్సరాల గ్యాప్ ఉండాలి, డెలివరీ తర్వాత కుటుంబ నియంత్రణ పద్ధతులు (కండోమ్స్, అంతరా ఇంజక్షన్ మొదటి డోస్ తర్వాత 3 నెలలకు రెండవ డోస్, చాయా కాపర్ టి, ఎమర్జెన్సీ పిల్స్) పాటించాలని సలహా ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం. మోనిక, ఎంఎల్ హెచ్ పీ డాక్టర్ తిరుపతిరెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిర్మల, మహిళా హెల్త్ సూపర్వైజర్ ఐసీడీఎస్ సూపర్వైజర్ వీణ పద్మావతి, జిల్లా ఎపిడెమిక్ టీం సభ్యులు కాపర్తి రాజు, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, మహిళా హెల్త్ అసిస్టెంట్ శ్యామల, ఆశా కార్యకర్తలు రాజేశ్వరి, పద్మ, సమ్మక్క, లలిత, రుక్సానా, ఇమ్మానియేల్, వైద్య సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కాళేశ్వరం పీహెచ్‌సీలో సురక్షిత మాతృత్వ కార్యక్రమం

**గర్భిణీలు, శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన....**

**మాతృ, శిశు మరణాల నివారణే లక్ష్యం...**

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అవగాహన సదస్సు..**

**ఆరోగ్యవంతమైన సమాజం కోసం గర్భిణీలు సరైన పోషకాహారం తీసుకోవాలి...**

**వైద్యాధికారిణి డాక్టర్ సుస్మిత.**

**మహదేవపూర్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సేఫ్ మదర్ హుడ్ (సురక్షిత మాతృత్వ) అవగాహన కార్య క్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ వెన్నెపురెడ్డి మోహనరెడ్డి, ఉపసర్పంచ్ చెమ్మాల సుదీర్ కుమార్ మరియు వార్డు సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్యురాలు డాక్టర్ సుస్మిత గర్భిణీ స్త్రీలకు మరియు బాలింతలకు ఆరోగ్య సూత్రాలపై సమగ్ర అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలు గర్భధారణ సమయం నుంచి ప్రసవం వరకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లతో పాటు బలవర్ధకమైన పోషకాహారం తీసుకోవాలని సూచించారు. సకాలంలో టీకాలు వేయించుకోవడం ద్వారా తల్లీబిడ్డలకు రక్షణ కలుగుతుందని తెలిపారు. మాతృ మరణాలు మరియు శిశు మరణాలను అరికట్టడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని, ప్రతి ప్రసవం ప్రభుత్వ ఆసుపత్రిలోనే (సుఖ ప్రసవం) జరిగేలా చూడాలని కోరారు. పుట్టిన పిల్లలకు సకాలంలో పోలియో, బీసీజీ వంటి టీకాలు వేయించడం తప్పని సరని, తల్లులు వ్యక్తిగత పరిశుభ్రత పట్ల జాగ్రత్త వహించాలని వివరించారు. సమాజానికి శాపంగా మారిన బాల్య వివాహాలను అరికట్టాలని, చిన్న వయసులో గర్భం దాల్చడం వల్ల ప్రాణాపాయం పొంచి ఉంటుందని హెచ్చరించారు. సర్పంచ్ మోహనరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్యవంతమైన గ్రామాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణీ స్త్రీలు మరియు స్థానిక నేతలు పాల్గొన్నారు.



## ఏటూరునాగారం వార్త

# తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడు మృతి

**ఐనవోలు, ప్రభాతవార్త**



ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి పడి ఓ గీత కార్మి కుడు మృతి చెందిన సంఘటన మండలంలోని వనమాల కనపర్తి గ్రామం లో బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ పస్తం శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకా రం వనమాల కనపర్తి గ్రామాని కి చెందిన గట్టు రజినీకాంత్ (49) కుల వృత్తులో భాగంగా బుధవారం ఉదయం కల్లు గీసేందుకు తాడిచెట్టు ఎక్కా డు. ఈ క్రమంలో ప్రమాదవ శత్తు నడుముకు ఉన్న మోకు జారడంతో కిందపడి తలకు తీవ్ర గాయమై రక్తస్రా వంతో అక్కడికక్కడే మృతి చెందా డు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచా రం అందించారు. తండ్రి ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తె లిపారు.

# టీజీఎస్ ఆర్టీసీ ఉద్యోగుల సహజ మరణానికీ యూబీఐ రూ. 10 లక్షల బీమా

**టీజిఎస్ ఆర్టిసి ఎండి వై. నాగిరెడ్డి ఐపీఎస్**

**ఏప్రిల్ 08, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :** తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ( యు బి ఐ ) తీపి కబురు అందించింది. తమ బ్యాంకులో శాలరీ అకౌంట్ కలిగిన ఆర్టీసీ సిబ్బందికి సామాజిక భద్రతను మరింత పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు కేవలం ప్రమాదవశాత్తూ జరిగే మరణాలకు మాత్రమే వర్తిస్తున్న బీమా సౌకర్యాన్ని, ఇప్పుడు సహజ మరణాలకు కూడా వర్తింప జేస్తున్నట్లు ప్రకటించింది. ముఖ్య విశేషాలు: రూ. 10 లక్షల ఆర్థిక భరోసా, యూనియన్ బ్యాంక్‌లో శాలరీ అకౌంట్ కలిగి ఉన్న ఉద్యోగి సహజంగా మరణించినా, వారి కుటుంబానికి రూ. 10 లక్షల ఉచిత బీమా సొమ్ము అందుతుంది. ఈ నూతన నిబంధన 2026, ఏప్రిల్ 1వ తేదీ నుండి అమల్లోకి వచ్చింది. ఉచిత బీమా: ఈ సౌకర్యం కోసం ఉద్యోగులు రూపాయి కూడా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. ఇది పూర్తిగా బ్యాంకే భరిస్తుంది. అదనపు ప్రయోజనాలు: గతంలో ఉన్న రూ. 1 కోటి ప్రమాద బీమా సౌకర్యం యథాతథంగా కొన సాగుతూనే, ఈ సహజ మరణ బీమా అదనంగా చేరింది. సంస్థ వీసీ ఎండీ శ్రీ . వై.నాగిరెడ్డి చేసిన ప్రత్యేక సూచనల మేరకు యూనియన్ బ్యాంక్ ఈ నిర్ణయం తీసుకుంది. తద్వారా సంస్థలో పనిచేస్తున్న దాదాపు 38వేల పైగా ఉద్యోగుల కుటుంబాలకు గొప్ప ఆర్థిక భరోసా లభించనుంది.

# కెనాల్ కోసం భూసేకరణ పాల్గొన్న డిఆర్ఓ ఎమ్మార్వో



**రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 8** రాయపర్తి మండలంలోని కొలనుపల్లి గ్రామంలో శ్రీయుత రెవెన్యూ డివిజనల్ అధికారి వరంగల్ ఆదేశాల మేరకు శ్రీయుత గౌరవ తహసీల్దార్ శ్రీ ఎం.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నష్కల్ నుండి వచ్చు కెనాల్ కొరకు భూసేకరణ గురించి గ్రామ సర్పంచ్ వంగాల ఎల్లమ్మ యాకయ్య అధ్యక్షతన కొలనపల్లి గ్రామపంచాయతీ వద్ద గ్రామసభ నిర్వహించడం జరిగినది. ఇట్టి గ్రామసభలో నాయబ్ తహసిల్దార్ (భూ సేకరణ విభాగం) త్రినాద్ రెడ్డి , ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ పాల్గొని రైతులకు కెనాల్ కాలువకు సంబంధించి సందేహాలు నివృత్తి చేసి అభ్యంతరాలను స్వీకరించారు. ఇట్టి కార్యక్రమంలో ఆరెగూడెం మరియు జయరామ్ తండా సర్పంచులు శ్రీ బి యాకయ్య, ఎన్ శిల్పా నరేష్, పాలకుర్తి దేవస్థాన చైర్మన్ శ్రీ కృష్ణమాచార్యులు ఆర్ ఐ చంద్రమోహన్ , పంచాయతీ కార్యదర్శి రమేష్, గ్రామ పాలన ఆఫీసర్ బి సదానందం, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ రంగం కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ వెంటనే చేయాలి

**విద్యుత్ కార్మికుల సమ్మెకు టి.యు.సి.ఐ. సంపూర్ణ మద్దతుటి యు సి ఐ. రాష్ట్ర నాయకులు కొత్తపల్లి రవి**

**ఏప్రిల్ 08, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:తెలంగాణ ఉద్యమంలో విద్యుత్ కార్మికులకు కేసీఆర్ ఇచ్చిన హామీలను 10 సంవత్సరాలు అధికారంలో ఉండి అమలు చేయకుండా, వారిని ఆర్టిజన్లుగా మారుస్తూ స్టాండింగ్ రూల్స్ రూపొందించి అన్యాయం చేశారు అని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా( టి యు సి ఐ ) రాష్ట్ర నాయకులు కొత్తపల్లి రవి అన్నారు. ఆ స్టాండింగ్ రూల్స్ ను వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్తు కాంట్రాక్టు కార్మికులు బుధవారం నుండి సమ్మె చేస్తున్నారు, ఈ సమ్మెకు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి.యు.సి.ఐ) తెలంగాణ కమిటీ సంపూర్ణంగా మద్దతు తెలియజేస్తున్నదని టి.యు.సి.ఐ. రాష్ట్ర నాయకులు కొత్తపల్లి రవి తెలిపారు. బుధవారం హన్మకొండ లోని పబ్లిక్ గార్డెన్ లో టి.యు. సి.ఐ. ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కొత్తపల్లి రవి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ రంగంలో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్ కార్మికులు 23,000 వేల మంది సమ్మెలో దిగుతున్నటువంటి స్థితి ఉన్నది. వారి సమస్యలు పరిశీలించే విధంగా రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆలోచించాలని కోరారు. ప్రస్తుత వేసవికాలంలో విద్యుత్తు డిమాండ్ ఎక్కువగా ఉంటది. ఇలాంటి సమయంలో విద్యుత్ కార్మికులు సమ్మెకు దిగడం రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనమని, సమ్మె రాష్ట్ర ప్రజానీకంపై తీవ్ర ప్రభావం చూపబోతుందని వారు తెలిపారు. కార్మికుల సమస్యల పాట్ల రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని, వారిని



రెగ్యులర్ పనిచేస్తున్నటువంటి కార్మికులకు వర్తింపజేసే విధంగా రూల్స్ ను అమలు చేయాలని, కార్మికులు చేస్తున్న న్యాయమైన డిమాండ్స్ ను ప్రభుత్వం పరిష్కరించాలని, లేనియెడల ఇతర రంగంలో పనిచేస్తున్నటువంటి కార్మిక వర్గాన్ని కూడా రోడ్లమీదకు తీసుకొచ్చి వారికి సంఘీభావంగా పోరాటాల నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి పాలకవర్గాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని, ఆ విధానాలకు వ్యతిరేకంగా కార్మికుల ఐక్య పోరాటాలు నిర్వహించినప్పుడు మాత్రమే తమ సమస్యలు పరిష్కారమోతయని వారు తెలిపారు. విద్యుత్ కార్మికులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి అన్ని రంగాల కార్మిక లోకం, సంపూర్ణ మద్దతు సంఘీభావం తెలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి.యు.సి.ఐ. నాయకులు గంటే శ్రీనివాస్, కురుసం బాబు, కొలిపాక శ్రీను, మాదాసి కుమారస్వామి, గోనెల చంటి, అచ్చా రమేష్, కన్నెబోయిన రమాకాంత్, నూకల రవి, సాంబయ్య, నాగరాజు, వలి, పాలకుర్తి శ్రీధర్, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు




## చలివేంద్రం ప్రారంభించిన ధర్మసాగర్ గ్రామపంచాయతీ

**ధర్మసాగర్, ఏప్రిల్ 8 (ప్రభాతవార్త):**




హనుమకొండ జిల్లా ధర్మసాగర్ గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా బుధవారం చలివేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో అనిల్ కుమార్ హాజరై మాట్లాడుతూ ప్రస్తుతం 42-43 డిగ్రీల సెల్సియస్ వరకు ఎండ తీవ్రత నమోదవుతున్న నేపథ్యంలో గ్రామస్తుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎండ దెబ్బ నివారణకు నీరు ఎక్కువగా తీసుకోవడం మంచిదని సూచించారు. అలాగే ఉదయం 11 గంటల లోపు పనులు పూర్తి చేసుకుని, ఉదయం11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రాకుండా జాగ్రత్తలు పాటించాలని ఫలితంగా ఎండ దెబ్బ బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చని అన్నారు. చలివేంద్రం ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ కొంత కొమురమ్మ, వార్డు సభ్యులు నక్క పోలు, గాజ కళ్యాణి, శ్యామ్, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ

**..కమలాపూర్: ప్రభాతవార్త.**

కమలాపూర్ మండల కేంద్రంలో బస్టాండ్ కూడలిలో బహుజన సమాజ్ పార్టీ హుజరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు మంద సమ్మయ్య ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బహుజన సమాజ్ పార్టీ జోన్ ఇంచార్జ్ పల్లె ప్రశాంత్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పల్లె ప్రశాంత్ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ అధినేత్రి ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బెహన్ జీ మాయావతి దిశానిర్దేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్ నాయకత్వంలో పార్టీ బలోపేతమే లక్ష ్యంగా తెలంగాణలో రాష్ట్రంలో డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బీఎస్పీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పలుచోట్ల భారీ బహిరంగ సభలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆదిలాబాద్ జోన్ పరిధిలోని నాలుగు పార్లమెంట్ స్థానల్లో ఒకటైన కరీంనగర్ పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే మైదానంలో డా.బి.ఆర్



అంబేద్కర్ 135జయంతి భారీ బహిరంగ సభను బీఎస్పీ ఆధ్వర్యంలో జరుపుతున్నామని తెలిపారు. భాజపా, కాంగ్రెస్, బీఆర్ ఎస్ పార్టీలకు ప్రత్యామ్నాయం బీఎస్పీ పార్టీ మాత్రమే అని ఈ బహిరంగ సభకు బీఎస్పీ శ్రేణులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కమలాపూర్ పరిధిలోని పలు గ్రామాలు నుంచి వేలాదిగా బహుజనులు తరలివచ్చి అంబేద్కర్ స్ఫూర్తిని చాటిచెప్పాలని సబ్బండ కులాలు బీఎస్పీ తో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ సీనియర్ నాయకులు మారెపల్లి మొగిలయ్య, అసెంబ్లీ ఇంచార్జి అంబాల ప్రభు, హుజురాబాద్ ఉపాధ్యక్షుడు పెరుక శ్రీనివాస్, మామిళ్ల మొగిలయ్య, అజయ్ తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కార్పొరేటర్

**హసన్ పర్తి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త.**

హనుమకొండ జిల్లా లోని హసన్‌పర్తి ఎర్రగట్టు గుట్ట శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో సమీపం మేకల గంగ సారంగపాణి గార్ల పుత్రుడు శ్రీనివాస్ యాదవ్ జ్యోతి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి ,అక్షి ంతలు వేసి పుష్ప గుచ్చం అందజేసి అభినందించిన 12వ డివిజన్ కార్పొరేటర్ కావటి కవిత రాజు యాదవ్. కార్పొరేటర్ తో పాటు అంగన్వాడి సి.డి.పి.ఓ విద్య, జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా , సూపర్వైజర్ లావణ్య వరంగల్ జిల్లా జేఏసీ కో ఆర్డినేటర్ జన్ను కోర్నెల్ , కుటుంబ సభ్యులు మేకల సమ్మయ్య ఉపేంద్ర, అంగన్వాడీ టీచర్లు , అంగన్వాడీ ఆయాలు మరియు తదితరులు పాల్గొని నూతన వధూవరులను అభినందించారు.

## ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**.హసన్ పర్తి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త.**

ఉపాధి హామీ కూలీలైన హక్కుదారులకు గత మూడు నెలలుగా పనిచేసిన కూలీ వేతనాలు రావడం లేదని,మండు టేండల్లో బుక్కేడు,బుక్కేడు నిళ్ళు తాగుకుంటూ పనిచేస్తున్నాం మాకు పైసలు రాకపోతే మేము ఎలా బ్రతకాలని కూలీలు వాపోయారని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశాడు. బుధవారం హసన్‌పర్తి మండలంలోని సీతంపేట గ్రామంలో మహనీయుల జయంతి ఉత్సవాలను పుష్కరించుకొని సామాజిక పరివర్తన ప్రచారంలో భాగంగా చెరువు వద్ద పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు గత మూడు నెలలుగా పనిచేస్తున్న కూలీ డబ్బులను ఇవ్వకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరక్ష ్యం చేస్తున్నాయని వెంటనే కూలీల వేతనాలను విడుదల చేయాలని, ఎండలు మండుతున్నందున పనులవద్ద కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్



చేశాడు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి ఉపాధి హామీ చట్టాన్ని అడుగడుగున ఉల్లంఘిస్తుందని, నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ ను రద్దు చేసి కూలీల హక్కులను కాపాడాలని కోరాడు. ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశాడు. కూలీలకు గ్రామ ఆశ కార్యకర్తల సహకారంతో ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. గ్రామ, గ్రామాన భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతిని ఘనంగ నిర్వహించాలని కోరాడు. ఉపాధి హామీ చట్టాన్ని రక్షి ంచుకుంటునే, కొత్తగా తెచ్చిన విబి గ్రామ్ జీ చట్టానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని కూలీలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు బౌతు రాధ, మండల ప్రధాన కార్యదర్శి అడేపు రమ, ఆశ కార్యకర్తలు మంత్రి రమ, నద్దునూరి రజిత ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాహనాలు నడుపుతున్న మైనర్లు !

అతివేగం... ఆగమాగం!సిసి కెమరా గుర్తించని వైనం!పరకాల పురపాలకంలో అనేకం ( పరకాల ప్రభాతవార్త )పరకాల పట్టణం మైనర్లు వాహనాలు నడపడం కొత్తేమి కాదు. సైకిల్ తొక్కడం వస్తే చాలు ద్విచక్ర వాహనం నుంచి నాలుగు చక్రాల వాహనం దాకా నడిపేస్తున్నారు. బాల్యం నుంచి యవ్వనం దశలోకి వెళ్లే వయస్సు ఉన్న మైనర్లు అతివేగంతో ఆగమాగంగా వాహనాలు నడిపేస్తున్నారు. ఇక్కడ మేల్, ఫిమేల్ అనే తేడాలు లేవు. క్లచ్ పట్టామా... గేర్ వేశామా...అనేదే ముఖ్యం. కూరగాయల మార్కెట్, నిత్యావసర సరుకుల షాపులకు, మటన్, చికెన్, చేపలు తేవడానికి ఈ మైనర్ లే వాహనాలు నడుపుకుంటూ వెళ్తుంటారు. పరకాల వ్యాప్తంగా సిసి కెమెరాలు అమర్చినప్పటికీ అవి గుర్తించని వైనం ఇది అని అనుభవజ్ఞులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు ప్రధానంగా డ్రంక్ అండ్ డ్రైవ్ అనేదాని మీదనే దృష్టి సారిస్తున్నారనే నింద కూడా ఉంది కేసుల సంఖ్య పెంచుకోవడానికని అపవాదు వినబడుతోంది. బహిరంగ ధూమపానం అరికట్టడంలోనూ విఫలం అయ్యారనే అపవాదు పోలీసుల మీద లేక పోలేదు. పరకాల ప్రాంతంలో మైనర్ డ్రైవింగ్ పై పోలీసులు దృష్టి సారించినట్లుగా ఒక్క ఉదంతం కూడా లేదని జనం విమర్శిస్తున్నారు. సినిమాలలో కనిపించే దృశ్యాలను అనుకరించే విధంగా మైనరులు వాహనాలు నడుపుతున్నా పోలీసు శాఖ తీసుకున్న చర్యలు శూన్యమని విమర్శిస్తున్నారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం... అది ఏదీ అని జనం ప్రశ్నిస్తున్నారు.

## ఇందిరమ్మ బీమా ప్రతి ఇంటికి ధీమా

**పరకాల ఏప్రిల్ 8 (ప్రభాత వార్త )**

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు రూ. 5 లక్షల ఉచిత జీవిత బీమా కవరేజీ అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉమ్మడి మండల అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమోళి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పథకం అమల్లోకి వచ్చిన తర్వాత పరకాల మండలంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సహకారం తో నిరుపేదలందరికీ పథకం అందే విధంగా కృషి చేస్తామని అన్నారు .జూన్ 2, 2026 నుంచి అమల్లోకి రానున్న ఈ పథకం, పేద, ధనిక తేడా లేకుండా కుటుంబంలో ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబానికి ఆసరాగా ఈ పథకం నిలుస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిద న్నారు. ప్రతి ఇంటికి ఆర్థిక భద్రత, భరోసా కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష ్యమని అన్నారు. అకాల మరణం చెందినప్పుడు ఆ కుటుంబానికి రూ. 5 లక్షల బీమా పరిహారం ఈ పథకం ద్వారా



అందుతుందని అన్నారు. రేషన్ కార్డు ఉన్న దాదాపు 1.15 కోట్ల కుటుంబాలన్నీ పేద, మధ్యతరగతిఈ పథకానికి అర్హులని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని నిరూపించుకుందని ధీమా వ్యక్తం చేశారు

# సికెఎం ఆసుపత్రిలో సురక్షిత మాతృత్వ దినోత్సవ కార్యక్రమం

**ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్యే నాగరాజు, కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**లింగ నిర్ధారణ చేయడం చట్ట విరుద్ధ నేరం**

వరంగల్ సిటి ఏప్రిల్8 ప్రభాతవార్త



ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వైద్య, ఆరోగ్య !! కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ సి. కే.ఎం ప్రసూతి ఆసుపత్రిలో నిర్వహించిసురక్షి త మాతృత్వ దినోత్సవ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న సిబ్బంది మానవతా దృక్పథంతో సేవలు అందిస్తే ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటారని పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతి దంపతులు ఆడ,మగ అనే తేడా లేకుండా పిల్లలను సమానంగా పెంచాలని సూచించారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆడపిల్లలకు చిన్న వయస్సులో వివాహం చేయడం వలన తల్లి మరియు శిశువుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని పేర్కొన్నారు.సమాజంలో లింగ వివక్షత కారణంగా భ్రూణహత్యలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు.ఆడబిడ్డ పుట్టడానికి తండ్రే కారణమని ప్రజలకు తెలియజేయాలని చెప్పారు.మాతృత్వానికి సరైన వయస్సు 23 నుండి 25 సంవత్సరాలు,ఈ వయస్సులో గర్భధారణ తల్లి మరియు శిశువు ఆరోగ్యానికి మంచిదని వివరించారు.గర్భంలోనే లింగ నిర్ధారణ చేయడం చట్ట విరుద్ధమని,ఆడ శిశువులకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూవివిధ శాఖల సమన్వయంతో ఆరోగ్యంపై అవగాహన పెంచడం ద్వారా ప్రజల్లో సానుకూల దృక్పథం పెరిగి, ఆరోగ్యకరమైన అలవాట్లు ఏర్పడతాయని తెలిపారు. గర్భిణీ స్త్రీలు ప్రభుత్వము అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని, వైద్య శాఖ సూచనల మేరకు అవసరమైన సేవలు పొందాలని కోరారు...సి.కే.ఎం హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ ్మదేవి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా గర్భధారణ సమయంలో తొమ్మిది సార్లు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు.సాధారణ ప్రసవాలను ప్రోత్సహిస్తూ, అవసరమైన టీకాలు, రక్తపరీక్షలు చేసి తగిన సేవలు అందిస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు గణేష్, సంధ్యారాణి,జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి,ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ హరిశ్చంద్ర రెడ్డి,జిల్లా అధికారులు,ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు,వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వార్త

## అనుమతి లేకుండా మట్టి రవాణా

## I జెసిబి,6 ట్రాక్టర్లు సీజ్

గీసుగొండ ప్రభాతవార్త



ప్రభుత్వ భూమి నుంచి అనుమతి లేకుండా చంద్రయ్య పల్లి గ్రామంలో మట్టి తవ్వి తరలిస్తున్న వారిపై గీసుగొండ పోలీసులు చర్యలు చేపట్టారు. గ్రామంలో జెసిబి సహాయముతో మట్టిని ట్రాక్టర్లతో తరలిస్తుండగా పట్టుకొని ఏడుగురి వ్యక్తులపై కేసు నమోదు చేశారు. అదేవిధంగా ఒక జెసిబి ఆరు ట్రాక్టర్లు సీజ్ చేశారు .గీసుగొండ ఇన్స్పెక్టర్ డి. విశ్వేశ్వర్ మాట్లాడుతూ అక్రమ మట్టి రవాణా కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంటుందని అది మా బాధ్యతగా భావిస్తామని అన్నారు. ప్రభుత్వ భూములను రక్షి ంచడం అందరి బాధ్య అని ప్రభుత్వ వ్యతిరేక కార్యాలపాలను అందరూ కలిసి అడ్డుకోవాలని అన్నారు.

## వాగ్దేవిలో ప్రేరణ-2026 వాల్ పోస్టర్ విడుదల

వరంగల్ సిటి ఏప్రిల్8 ప్రభాతవార్త




గ్రేటర్ వరంగల్ పరిధి లో ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట లోని వాగ్దేవి గ్రూప్ ఆఫ్ కాలేజి లో డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించబడనున్న "ప్రేరణ-2026" రాష్ట్ర స్థాయి మేనేజ్మెంట్ విద్యార్థుల సమావేశానికి సంబంధించిన వాల్ పోస్టర్ను విడుదల చేశారు.ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం 29 ఏప్రిల్ 2026న నిర్వహించనున్నా రు.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా వాగ్దేవి కాలేజీల డైరెక్టర్ డా. సిహెచ్ వాణి దేవి,విమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ పి. ఇంద్రసేన రెడ్డి,ఎంబీఏ విభాగాధిపతి డా. వై. భాస్కర్ రావు హాజరయ్యారు. కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా డా.దీప్తిపొరెడ్డి వ్యవహరించినున్నట్లు తెలిపారు.ప్రేరణ-2026ను సమగ్రంగా,వినూత్నంగా నిర్వ హించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నమన్నారు. ఈ సంద ర్భంగా నిర్వాహకులు మాట్లా డుతూ ప్రేరణ-2026 ద్వారా మేనేజ్మెంట్ విద్యార్థులలో నాయకత్వ నైపుణ్యాలు,వ్యాపార దృష్టి,సృజనాత్మకతను పెంపొందించే లక్ష ్యంతో వివిధ పోటీలు, వర్క్షాపులు,సెమి నార్లు నిర్వహించనున్నట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు ఈ కార్యక్ర మంలో పాల్గొని తమ ప్రతిభ ను చాటుకోవాలని పిలుపు నిచ్చారు.ప్రేరణ-2026 కార్యక్రమం విద్యార్థులకు జ్ఞానాన్ని విస్తరించుకునే వేదికగా నిలవడంతో పాటు, భవిష్యత్ కెరీర్ అవకాశాలపై అవగాహన పెంపొం దించడం లో కీలక పాత్ర పోషించ నుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## అనారోగ్యంతో పోరాడుతున్న "కీర్తి మహర్షికి, అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి చేయూత

గీసుగొండ ప్రభాతవార్త



గీసుగొండ మండలంలోని మనుగొండ గ్రామానికి చెందిన కీర్తి మహర్షి లంగ్స్ ఇన్ఫెక్షన్తో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వేళ, మానవత్వాన్ని చాటిన అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి ప్రత్యక్షంగా రాలేక పోయినప్పటికీ, ఫోన్ ద్వారా ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని వెంటనే స్పందించి, ఖకీర్తి మహర్షిఖి కి ..10,000 ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకున్నారు.ఈ ఆర్థిక సహాయాన్ని జిల్లా నాయకులు, గీసుగొండ సర్పంచ్ వీరగోని రాజకుమార్, రాంపూర్ సర్పంచ్ రడం భరత్,అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా వారి తల్లికి అందజేయడం జరిగింది.ఇది మానవత్వానికి ఒక ప్రతీక .ఈ కార్యక్రమంలో మాదాసి రాంబాబు, తుప్పరి వికాస్, తుప్పరి ఉదయ్, గాడిదల బొంద్యాలు, కందికొండ రాజు, ఎంబాడి చిన్న శంకర్, బోయ అశోక్, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి

**విద్యుత్ శాఖ ఎస్ఈ గౌతమ్ రెడ్డి**

గీసుగొండ ప్రభాతవార్త



గీసుగొండ మండలంలో ని ఖిపిడిఆర్ ఫంక్షన్ హాల్ఖి లో వరంగల్ రూరల్ డి ఈ. దానయ్య ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అధికారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఎస్ ఈ గౌతంరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ వినియోగదారుల సమస్యలను వెంటనే పరిష్కరించడంతోపాటు నిరంతర విద్యుత్తు సరఫరా అందజేయాలని దానికి అధికారులు కృషి చేయాలని సూచించారు .విద్యుత్తు ప్రమాదాలను నివారించేందుకు భద్రత నియమాలు కచ్చితంగా పాటించాలని ,లైన్మెన్లు పనులలో అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. కాంట్రాక్టర్లు పనులు పూర్తి చేసే విధానములో జాప్యము చేయకూడదని అలాగే నాణ్యమైన పనులు చేపట్టాలని సూచించారు. వినియోగదారులతోసానుకూలంగా వ్యవహరించాలని, పనుల నాణ్యతను పెంచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డి ఈ మల్లికార్జున్, ఏ డి ఈ, సబ్ డివిజన్ ఏఈలు, లైన్మెన్లు, కాంట్రాక్టర్ లు పాల్గొన్నారు.

## బస్ ప్రయాణం సురక్షితం ఎమ్మెల్యే నాగరాజు,కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**కొండపర్తి గ్రామానికి నూతన బస్ సౌకర్యం ప్రారంభం**

వరంగల్ సిటి ఏప్రిల్8 ప్రభాతవార్త



ఖిలా వరంగల్ మండలం నాయుడు పంపు బస్ స్టాప్ వద్ద వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలిసి ప్రారంభించారు.బుదవారం వరంగల్ నుండి తిమ్మాపూర్,సింగారం, నర్సింహులు గూడెం,ముల్కలగూడెం గ్రామాల మీదుగా కొండపర్తి గ్రామానికి ఆర్టీసీ బస్సు సర్వీస్ ను బుధవారంవరంగల్ లోని నాయుడు పెట్రోల్ పంప్ బస్ స్టాప్ వద్ద ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బస్ టికెట్ తీసుకొని బస్ లో ప్రయాణించారు.ఈ సందర్భంగా వారు బస్ లో ప్రయాణికుల తో మాట్లాడారు.బస్ ప్రయాణం సురక్షి తం ప్రతి ఒక్కరు బస్ ప్రయాణం చేయాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు ఫ్రీ బస్ సౌకర్యం పూర్తి స్థాయిలో ఉపాయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో డిఆర్డీఓ రామ్ రెడ్డి, డిపో మేనేజర్ ధరమ్ సింగ్,డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, ఎంజీఎం పర్యవేక్షకులు హరిశ్చంద్ర రెడ్డి పాల్గొన్నారు.

## లింగాపూర్లో దినకర్మలో పాల్గొన్న మహిళా మండల అధ్యక్షురాలు

మహాముత్తారం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు, మహాముత్తారం మండల ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు అనుప వెంకటయ్య తల్లి అనుప లక్ష్మి ్మ దినకర్మలో పాల్గొని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మహిళా మండల అధ్యక్షురాలు దరంసోత్ సుజాత, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, దుఃఖ సమయంలో పక్షపాతం లేకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళా మండల ఉపాధ్యక్షురాలు చిక్కింటి



లక్ష్మి ్మ, పెగడపల్లి గ్రామ శాఖ అధ్యక్షురాలు కోడి రామ, మహిళా నాయకులు లక్ష్మి ్మ పాల్గొన్నారు.

## గర్బిణీలకు సరైన వైద్యసేవలు అవసరం



**దేవరుప్పుల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**

ప్రతీగర్భిణీ స్త్రీకి డెలివరీ పూర్తయ్యే వరకు సరైన వైద్యసేవలు అవసరమని చిన్నమడూరు గ్రామసర్పంచ్ మైదం జోగేశ్వర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా దేవరుప్పుల మండలం చిన్నమడూరు పల్లె దవాఖానలో బుధవారం "సేఫ్ మదర్ హుడ్ దే" (సురక్షిత మాతృత్వ దినోత్సవం) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గర్భిణీలకు, బాలింతలకు వైద్య పరీక్షలు, ఆరోగ్య సలహాలు, పోషక ఆహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ జోగేశ్వర్ మాట్లాడుతూ ఒకతల్లి ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. గర్భధారణ ఒక సహజ ప్రక్రియ అయినా, సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రమాదకరంగా మారవచ్చు అన్నారు. ప్రతి గర్భిణీకి సరైన వైద్యసేవలు చాలా అవసరమని, డెలివరీ అయ్యేంతవరకు ప్రతీనెల చెకప్ చేయించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ డాక్టర్ మనోజ్‌కుమార్ మాట్లాడుతూ మొదటి మూడు నెలల్లోనే గర్భాన్ని నమోదు చేయించుకుంటు కనీసం నాలుగుసార్లు డాక్టర్‌తో చెకప్ చేయిస్తూ ఉండాలని ఆయన వివరించారు. అదేవిధంగా ఐరన్ అండ్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు క్రమంగా తీసుకోవాలన్నారు. పోషకాహారం, పండ్లు, కూరగాయలు, పాలు, గుడ్లు టిటి టీకాలు వేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ శ్రీదేవి, అంగన్వాడీ టీచర్లు నర్మద, హైమావతి, లలిత, హెల్త్ అసిస్టెంట్ భాను, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, మహిళలు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ బొడ్రాయికి భూమిపూజ



**తరిగొప్పుల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**

తరిగొప్పుల మండలంలోని అంకుశాపూర్, బంజేరుపల్లి గ్రామంలో సర్పంచి బైకానీ రమ బాలరాజ్ ఆధ్వర్యంలో బుధవారం బొడ్రాయికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో నిర్వహించే పండుగలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని గ్రామప్రజల సహకారంతో ముందుకెళ్తూ ప్రజలకిచ్చిన ప్రతీఒక్క కార్యాన్ని యజ్ఞంల నిర్వహిస్తామని తెలిపారు. ప్రతీఒక్కరు దైవసేవకు తోడ్పాటుకావాల్సిందిగా కోరుకుంటూ, గ్రామదేవతల ఆశీస్సులు ఎప్పుడూ గ్రామంపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నాగపూరి కిషన్‌గౌడ్, గ్రామ పురోహితులు ఎర్రోజు భాస్కరాచార్యులు, వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 10న కలెక్టరేట్‌లో ఆయుష్ వైద్య శిబిరం

**జనగామ టౌన్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 10న కలెక్టరేట్ ఆవరణలో మెగా వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా ఆయుష్ అధికారిణి డాక్టర్ మమత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ఉదయం 6:30గంటల నుంచి 7:30గంటల వరకు మినీ స్టేడియంలో యోగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో వైద్యశిబిరంలో ఆయుర్వేద, యునాని, హోమియోపతికి సంబంధించిన వైద్యులు పాల్గొంటారని ప్రకటన ద్వారా తెలిపారు.

## తాళంవేసిన ఇంట్లో చోరీ



**రఘునాథపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**

రఘునాథపల్లిలో గుర్తుతెలియని వ్యక్తులు తాళం వేసిన ఇంట్లో చోరికి పాల్పడిన సంఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. రఘునాథపల్లి మండలకేంద్రానికి చెందిన మానుపాటి సోమలక్ష్మి మంగళవారం సాయంత్రం తన ఇంటికి తాళంవేసి హన్మకొండలోని బంధువుల ఇంటికి వెళ్లింది. బుధవారం ఉదయం నూనవత్ రవి అనే వ్యక్తి సోమలక్ష్మికి ఫోన్‌చేసి మీ ఇంటి తలుపులు తెరచి ఉన్నాయని, ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడినట్లు తెలిపారు. దీంతో సోమలక్ష్మి ఇంటికి చేరుకుని చూసే సరికి తాను ఇంటికి వేసినతాళం పగులగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి ఇంట్లో ఉన్న బీరువా తాళాలు సైతం పగులగొట్టి బీరువాలో ఉన్న బట్టలు, చీరలు చిందరవందరంగా పడవేసినట్లు గమనించారు. వెంటనే సోమలక్ష్మి పోలీస్‌స్టేషన్‌కువెళ్లి తన ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడి ఇంట్లో ఉన్న రూ.2వేల విలువైన గ్యాస్ సిలిండర్ను దొంగిలించినట్లు పోలీసులకు పిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు.

## స్వయంపరిపాలన దినోత్సవం





**నర్మెట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**

నర్మెట్ట మండలంలోని అమ్మాపురం ప్రాథమిక పాఠశాలలో బుధవారం "స్వయంపరిపాలన దినోత్సవం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలుగా కుమారి వల్లంపట్ల సితార, డీఈఓగా కుంటి సహస్ర, ఉపాధ్యాయులుగా రమ్య, రితిక, హారతి, నర్సింహా, రోహిత్ వ్యవహరించారు. ఈ సందర్భంగా వారిని ఉపాధ్యాయులు అభినందించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.ఆంజనేయులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొలగాని రేఖ, ఉప సర్పంచ్ ఇర్రి కృష్ణారెడ్డి, అమ్మా ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పండ్ల సరిత ఉపాధ్యాయులు పి.దామోదర్, పి.శ్రవణ్ కుమార్, సిఎచ్ కావ్య పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి ఎర్రబెల్లి



**కొడకండ్ల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**

కొడకండ్ల మండలంలోని ఏడునూతల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ పద్మజ అత్త సీనియర్ నాయకుడు బేతోజు బ్రహ్మాచారి తల్లి బేతోజు దేవేంద్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బుధవారం వారింటికి వెళ్లి దేవేంద్రమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## అనుమతులు తప్పనిసరి..

**తరిగొప్పుల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**



అనుమతులులేనిది ఎలాంటి ఇసుక, మట్టి అనుమతి లేదని తరిగొప్పుల మండల తహసీల్దార్ మోసిన్ అన్నారు. తరిగొప్పుల మండలకేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా మొరం, అక్రమ ఇసుక రవాణా చేసినా వారిపై తగుచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి అనుమతులు కావాల్సినా వారందరూ తహసిల్దార్ కార్యాలయంలో సరైన పత్రాలు అందజేసి అనుమతులు తీసుకోవాలని, వారికి వెంటనే అనుమతులు అందిస్తామని తెలిపారు. అలాగే మండల కేంద్రంలో ఇటుక బట్టీలకు మట్టికి ఎలాంటి అనుమతులు లేవని, అతిక్రమించిన చట్టప్రకారం వారిపై తగుచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనల ప్రకారం ప్రజలందరూ సహకరించాలని తెలిపారు. ప్రజలకోసమే తాము పనిచేస్తామని ఎలాంటి ఒత్తిడిలకు లొంగమని తెలిపారు.

## పేదప్రజలకు అండగా బీజేపీ ప్రభుత్వం



**జనగామ టౌన్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**

నిత్యావసర వస్తువులు ప్రజలకు అందుబాటులో ఉండేలా చేసి పేద ప్రజలకు అండగా బీజేపీ ప్రభుత్వం నిలిచిందని పార్టీ జనగామ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్దోజు జగదీష్ అన్నారు. బుధవారం జనగామ పట్టణంలో రేషన్‌షాపువద్ద కేంద్ర ప్రభుత్వం అందచేస్తున్న రేషన్ బియ్యాన్ని వేసవికాలంలో నిరుపేదలు ఇబ్బందులు పడకుండా మూడునెలల బియ్యాన్ని ఒకేసారి అందించడం జరుగుతుందని ప్రజలకు బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్దోజు జగదీష్ అవగాహన కల్పించారు. ఈసందర్భంగా జగదీష్ మాట్లాడుతూ అన్ని దేశాలు ఆర్థిక సంక్షేమంలో కొట్టుమిట్టాడుతు గడ్డుపరిస్థితులు ఎదుర్కొంటుంటే మన భారతదేశంలో మాత్రం ధరలు నియంత్రణలో ఉన్నాయని, నిత్యావసర వస్తువులు ్రజలకు అందుబాటులో ఉండేలా చేసి పేద ప్రజలకు అండగా బీజేపీ ప్రభుత్వం నిలిచిందని, ఈసందర్భంగా ఉచితంగా సన్నబియ్యం మూడునెలలు ఒకేసారి ఇస్తున్నందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ప్రజలు ధన్యవాదాలు తెలియచేశారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులు గంధం రాములు, పూర్ణచందర్, నాయకులు జనార్దన్, అనిల్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీకేంద్రంలో పోషణపై అవగాహన

**జనగామ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**



కురుమవాడ అంగన్వాడీకేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం వీహెచ్ఎండీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సేఫ్ మదర్ వుడ్ డే సురక్షిత మాతృత్వ దినోత్సవంలో భాగంగా అంగన్వాడీ టీచర్ వేముల స్వర్ణలత ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డుకౌన్సిలర్, డాక్టర్ అనురాధ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బి.పూర్ణిమ హాజరయ్యారు. కార్యక్రమానికి ముందుగా గర్భిణీ మహిళలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తల్లులకు, మహిళలకు వారి ఆరోగ్యం, పోషణ గురించి అవగాహన కల్పించారు. మహిళలు, తల్లులు, గర్భిణీస్త్రీలు తీసుకునే పౌష్టికాహారంతోపాటు జాగ్రత్తలు తదితర వివరాలను వెల్లడించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం అనిత, ఆశా వర్కర్లు, తల్లులు అధికసంఖ్యలో హాజరయ్యారు.

# డిష్ తీగల విద్యుత్‌షాక్‌కు కారకులెవరు

**జంక్షన్ బాక్స్‌లకు డైరెక్టర్ కనెక్షన్ ఇవ్వడమేనే**

**-ప్రాణాలు పోతాయని తెలిసినా ఇంత నిర్లక్ష్యం ఎందుకో**



ఖానాపురం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

డిష్ ప్రసారాలు కావాలంటే దానికి విద్యుత్ సరఫరా తప్పనిసరి జంక్షన్ బాక్స్‌లకు కరెంట్ సప్లయి కావాలంటే మీటర్ కనెక్షన్ ద్వారానే కరెంట్ సప్లే ఇవ్వాల్సి ఉంటుంది. ఖానాపురం మండలంలో మాత్రం కొందరు కేబుల్ ఆపరేటర్లకు విద్యుత్‌ను వారి ఇష్టం వచ్చినట్లు వాడుకుంటున్న కూడా విద్యుత్ శాఖాధికారులు చూసి చూడనట్లు ఎందుకు వ్యవరహిస్తున్నారో అర్ధం కావడం లేదు. ఎవరైనా సామాన్య వ్యక్తి విద్యుత్ లైన్‌కు తీగ తగిలిస్తేనే పెద్ద పెద్ద జరిమానాలు వేసే విద్యుత్ షాఖాధికారులు వీరు బాహాటంగానే నడి రోడ్లపై జంక్షన్ బాక్సులకు విద్యుత్ స్థంబం నుండి ఎలాంటి మీటర్ లేకుండా డైరెక్టుగా విద్యుత్ వాడుకుంటుంటే వీరిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.

-జంక్షన్ బాక్స్‌లకు కరెంట్ సప్లే డైరెక్టుగా ఇవ్వడం వలన కేబుల్స్ నుండి కూడా విద్యుత్ ప్రసారమయ్యే ప్రమాదం ఉంది. ఇటీవల కొన్ని చోట్ల డిష్ కేబుల్స్ నుండి కరెంట్ సరఫరా అవుతుందనే ప్రచారాలు వింటున్నం రానున్న వర్షాకాలంలో ఏదైనా జరుగరానిది జరిగితే దీనికి విద్యుత్ షాఖాధికారులు బాధ్యత తీసుకుంటారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కేబుల్ ఆపరేటర్స్ మాత్రం తమకేమి పట్టనట్లుగా వరి ఇష్టానుసారం ప్రవర్నిస్తున్నారు. విద్యుత్ స్థంబాలకు కేబుల్ ఆపరేటర్లు ఎలాంటి జాగ్రత్తలు చేపట్టకుండా డిష్ కేబుల్స్‌ను వారికి ఇష్టం వచ్చినట్లు కడుతూ ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. కేబుల్ ఆపరేటర్లు టోల్ టాక్స్‌లు కట్టినా విద్యుత్ స్థంబాలకు ఎక్కడా కూడా చుట్టలు చుట్టలుగా కేబుల్స్‌ను కట్టవద్దని నిబంధనలు ఉన్నా కూడా వారికి ఏం పట్టనట్లు ఖానాపురం నడి కూడిలో కొరెంటు స్థంబం కనిపించని రీతిలో డిష్ కేబుల్స్‌ను కట్టారు. అటువైపునే విద్యుత్ షాక ఆఫీసు ఉన్నా కూడా విద్యుత్ శాఖాధికారు లకు కనిపించక పోవడం విడ్డూరం చుట్టలు, చుట్టలుగా వైర్లు ఉన్నట్లయితే వాటిని వెంటనే తొలగించాలని విద్యుత్ షాకాధికారులకు ఆదేశాలు ఉన్నప్పటికి వీటిని తొలగించకుండా ఉండటం కేబుల్ ఆపరేటర్ల పట్ల వీరికి ఇంత మమకారమేంటో అని పలువురు చర్చించుకుంటున్నారు. ఏదేమైనా విద్యుత్ దొంగతనానికి పాల్పడుతున్న కేబుల్ ఆపరేటర్లపై విద్యుత్‌శాఖాధికారులు ఏం చర్యలు తీసుకుంటారో వేయి చూడాలి.

# నర్సంపేట వార్త

## నూతన దంపతులకు సర్పంచ్ ఆశీర్వాదం



దుగ్గొండి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన హంస రజిత రాజు దంపతుల కుమార్తె రమ్య వివాహానికి స్థానిక సర్పంచ్ పెండ్యాల రాజు హాజరై నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. కానుకగా చీర సారె రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నరగబోయిన కట్టయ్య, నాయకులు బోల్ల సాంబయ్య, బోల్ల రవి, కన్నబోయిన సమ్మయ్య, నరగబోయిన చిన్న ఐలయ్య, మామిడాల వేణు తదితరులు పాల్గొన్నారు.

## గోవులను కాపాడుకోవాలి



నర్సంపేట, ఏప్రిల్ 8, ప్రభాతవారనత

గోవులను కాపాడుకోవాలని జిల్లా గో ప్రచారక్ కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం డఫోడిల్ పాఠశాలలో కరసానపండెంట్ నరేందర్ అధ్యక్షతన గోశాల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆవును జాతీయ ప్రాణి హోదా ఇవ్వాలని భారతదేశం నుండి గోవదను పూర్తిగా నిర్మూలించాలని జిల్లా గో ప్రచారక్ కిషన్ రెడ్డి అన్నారు. ఆవు ఆక్సిజన్ తీసుకొని ఆక్సిజన్ విడుదల చేసే ఏకైక జంతువని నరేందర్ అన్నారు. ఆవు పాలు పెరుగు,నెయ్యి,సాత్విక మైన ఆహారం మాత్రమే కాదు దివ్య ఔషధం అని ధర్మపురి రాజ గోవింద్ అన్నారు.ఆవు లేకుండా భారతీయ సాంస్కృతి సాంప్రదాయం విలువలు లేవని గోశాల నిర్వాహకులు గోకా రామస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణారావు, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలి



నర్సంపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాది టీకాలు వేయించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలిన బాంజిపేట పశువైధ్యాధికారి డా.విద్య తెలిపారు. బుదవారం కమ్మపల్లి, దాసరపల్లి గ్రామాలలో పశువైద్య శిబిరం నిర్వహించారు. రాభోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పశువులకు ఎలాంటి వ్యాదులు ప్రభలకుం డా ముందస్తుగా టీకాలు వేయించాలన్నారు. పలు పశువులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర సురేందర్, పశువైద్య సిబ్బంది అన్వేష్, ఇషాక్, మధూకర్, రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## నూతన దంపతులకు మాజీ ఎమ్మెల్యే ఆశీర్వాదం



చెన్నారావుపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

మండలంలో ని శంకరంతండా గ్రామపంచాయితీ పరిధిలోని వాయిల్ తండాలో నూతన దంపతులను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి బుధవారం ఆశీర్వదించారు. గ్రామానికి చెందిన జరుపుల కీమా కూతురు అలివేలు మంగమ్మ రాజు దంపతులు వేడుకలు జరిగాయి. ఇందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వారిని ఆశీర్వధించారు ఈ కార్యక్రమంతో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న, ఎన్నికల కన్వీనర్ మాజీ ఎంపిపి జక్కా అశోక్ మండల యువ నాయకులు భూక్య శ్రీనివాస్‌నాయక్, అమీనాబాద్ పీఎసిఎస్ మాజీ ఛైర్మన్ మురహరి రవి, జల్లి సర్పంచ్ సుధాకర్, మండల కమిటీ మెంబర్ బానోత్ దేవా, వార్డు మెంబర్ హలవత్ రాజు, కిషన్, బాలు, వాలు నవీన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వదూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

నెక్కొండ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

మండలంలోని దీక్షకుంట్ల గ్రామ దేవుని తండా వాస్తవ్యులు బానోతు నీలా



కపూర్ నాయక్‌ల కుమార్తె పల్లవివెంకటేష్ నాయక్‌ల వివాహ వేడుకలకు, మండలంలోని అలంకానిపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చీకటి శ్రీనివాసులు- రమాదేవిల కూతురు శ్రావణి-శివకుమార్‌ల వివాహ వేడుకకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గటిక అజయ్ కుమార్, సంగని సూరన్న, ఉపసర్పంచ్ మాదాసు వెంకన్న, జాటోత్ రమేష్ నాయక్, సీతారాం పురం సర్పంచ్ కట్కూరి నరేందర్ రెడ్డి, ఓంకార్ మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విజినరీ యూత్ అసోసియేషన్ ఎన్నిక



చెన్నారావుపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

మండల పరిధిలోని పాత మొగ్దుంపురం గ్రామంలో బుధవారం అంబేద్కర్ విజినరీ యూత్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. గ్రామస్తుల సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా గద్దల ప్రశాంత్, ఉపాధ్యక్షుడిగా అల్వాల శ్రీపాల్, ప్రధాన కార్యదర్శిగా పరికి నవీన్ బాధ్యతలు స్వీకరించారు. ఈ ఎన్నికలలో గ్రామ సర్పంచ్ నను మాస కరుణాకర్,ఉపసర్పంచ్ అల్వాల శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ననుమాస వీరస్వామి, వార్డు మెంబర్ జన్ను రమేష్ ల ఆధ్వర్యంలో సజావుగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ గద్దె వద్ద యూత్ లోగో ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కరుణాకర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్దే లక్ష్యంగా యువత ప్రగతి కోసం పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాదాసి రమేష్, ఎండి పెరోజ్, మాదాసి రాజేందర్, మాదాసు సునీల్, సుంకరి కత్తి, ఎస్.కె ఫిరోజ్, మాదాసి చింటు, అల్వాల కిక్కు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో పోలీస్ సిబ్బంది జాగ్రత్తలు పాటించాలి

నర్సంపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

వేసవిలో పోలీస్ సిబ్బంది వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ అన్నారు. బుదవారం ఆయన స్పెక్ట్స్ క్యాప్, టవల్‌లు అందించారు. వేసవిలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తమ ఆరోగ్యం గూర్చి శ్రద్ద తీసుకోవడం పట్ల సిబ్బంది హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

## ముత్తోజిపేటలో నీటి పంపుల ఏర్పాటు



నర్సంపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

పట్టణ పరిధిలోని ముత్తోజిపేట గ్రామంలో నీటి సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా నీటి బోర్లు వేయించినట్లు కౌన్సిలర్ కాంపెల్లి వీణ-విజేందర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే దొంతి ఆదేశాల మేరకు బోర్లు వేసినట్లు ప్రజలకు నీటి సమస్యలు తీర్చే విధంగా బోర్లు వేయించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర యూత్ నాయకులు జిల్లా నాయకులు, మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, గ్రామ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమిన్‌పేటలో గడ్డి వాము దగ్ధం

నెక్కొండ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

మండలంలోని అమిన్‌పేట్ గ్రామంలో గడ్డి వాము దగ్ధం ఘటన కలకలం రేపింది. గ్రామానికి చెందిన చిలుపూరి వెంకన్న వారసత్వంగా ఉన్న భూమిలో ఈ ఘటన చోటుచేసుకుంది. అమినాబాద్ శివారు సర్వే నెంబర్ 2473లో ఉన్న 18 గుంటల భూమిలో 16 గుంటలను ప్రభుత్వ పాఠశాలకు, చిలుపూరి ప్రమీల కల్పి ఇచ్చారు. మిగిలిన 2 గుంటల భూమిపై కొందరు వ్యక్తులు అక్రమంగా ప్రవేశించి గడ్డి వామును దగ్ధం చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. .ఘటనపై స్పందించిన గటిక అజయ్ కుమార్,మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. పాఠశాల పరిసర ప్రాంత ప్రజలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.ఈ ఘటన ప్రమాదవశాత్తూ జరిగిందా లేదా పాత కక్షలతో ఉద్దేశపూర్వకంగా గడ్డి వాము ను కాల్చేశారా అన్నది పోలీసులు విచారణ జరిపి నిజాలు వెలికితీయాలని అజయ్ కుమార్ కోరారు. వారి వెంట ఉపసర్పంచ్ చిలుపూరి దయాకర్, సి హెచ్ అభి, తిప్పని సుభాష్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులు నైతిక విలువలు పెంపొందించుకోవాలి

**సంఘమిత్ర కళాశాల**

**కరస్పాండెంట్ గుర్రపు రవీందర్**

**భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 08, ప్రభాతవార్త:**

విద్యార్థి దశ నుండే నైతిక విలువలు పెంపొందించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని భూపాలపల్లి సంఘమిత్ర కళాశాల కరస్పాండెంట్ గుర్రపు రవీందర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాల 21వ వార్షికోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపల్ ఏ. హరికృష్ణ ఆధ్వర్యంలో, కరస్పాండెంట్ గుర్రపు రవీందర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా




భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్, తేజస్విని జూనియర్ కళాశాల కరస్పాండెంట్ బిల్ల రాజిరెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, నైతిక విలువలు పెంపొందించుకొని మీ గురువులు, తల్లిదండ్రులు గొప్పగా చెప్పుకునేలా ఉన్నత స్థానాలకు ఎదగాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ యువత రాజకీయ రంగంలోకి రావాలని, విద్యార్థి దశ నుండే రాజకీయ అనుభవాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. దేశ, రాష్ట్ర అభివృద్ధిలో యువత పాలుపంచుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన డ్యాన్సు లు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ మొగిలి, రాజశేఖర్, రాజు, ప్రవీణ్, భూపాల్ రెడ్డి, ఆనంద్ ,మమత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ పద్ధతులతో అధిక దిగుబడులు

**మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి**



**చిట్యాల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**

రైతులు పంటల సాగులో రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రియ పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చునని మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు బుధవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకుఎన్ ఏం ఎన్ ఎఫ్ కిట్ల ను పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి, ఏవో శ్రీనివాస్ రెడ్డిలు హాజరై మాట్లాడారు. పంట పొలాల్లో అధికంగా రసాయనిక ఎరువులు, పురుగు మందులు పిచికారి చేయడం వల్ల నేలలు సారవంతతను తగ్గిపోయి పంట దిగుబడులు తగ్గుతాయని పేర్కొన్నారు. ఈ సమస్యలను అధిగమించేందుకు ప్రకృతి వ్యవసాయం ఉత్తమ మార్గమని పునరుద్ఘాటించారు. శిక్షణలో భాగంగా జీవామృతం, నీమాస్త్రం, ఆజ్ఞ ఆస్త్రం, వంటి సేంద్రియ ద్రావణాల తయారీ విధానాలను సవివరముగా వివరించారు. వీటివల్ల పంటలను పురుగుల భారీ నుండి రక్షి ంచడం తోపాటు నేలలో సూక్ష్మ జీవుల పెరుగుదలకు దోహదపడతాయని తెలిపారు..ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహక కార్యక్రమం కింద నిర్వహించిన ఈ శిక్షణలో రైతులు, కృషి సఖులు,గ్రామ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని వారు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి చిర్ర సన్నీ, మోడల్ అధికారి మణికుమార్, నవాబుపేట గ్రామ సర్పంచ్ మర్లపల్లి రవి, కృషి సఖీలు పింగిలి జ్యోతి, మోత్కూరి గీత, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి రైతులు పాల్గొన్నారు చేస్తున్నారన్నారు.

## ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానం

**ఎస్ ఐ పోచంపల్లి సతీష్**

**చిట్యాలలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు**



**చిట్యాల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:**

నేరాల నియంత్రణ కోసం ప్రతి గ్రామంలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి గ్రామం భద్రతలో భాగస్వాములు కావాలని ఎస్సై పోచంపల్లి సతీష్ అన్నారు. మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయం ఎదుట లారీ యూనియన్ సమీపంలో బుధవారం రెండు సీసీటీవీ లను ఏర్పాటు చేశారు. గతంలో ఏడు లారీల్లోని డీజిల్ ను గుర్తు తెలియని వ్యక్తులు ఖాళీ చేసిన విషయం తెలిసిందే, పరిస్థితిని గమనించిన ఎస్సై పోచంపల్లి సతీష్ లారీ యజమానులతో సమావేశం నిర్వహించి, నిగా కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు. దీంతో స్పందించిన లారీ యజమానులు యూనియన్ ఆధ్వర్యంలో రెండు సీసీటీవీ లను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ మేరకు సీసీటీవీ లను యూనియన్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ ఒక సీసీ టీవీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని అన్నారు. నేరాల నియంత్రణ కోసం సీసీటీవీలో ఎంతగానో ఉపయోగపడతాయని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో ప్రజాప్రతినిధులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి సీసీటీవీలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థినీలు క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**ఆశ్రమ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కృషి**

**కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలలో రూ 38 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన.**

**చిట్యాల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:**



విద్యాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, గురుకుల విద్యాలయాలను పటిష్టం చేసి బాలికల విద్యను ప్రోత్సహిస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలలో రూ 38 లక్షల నిధులతో నిర్మించనున్న అభివృద్ధి పనులకు ఆయన లాంఛనంగా శంకుస్థాపన చేశారు. అనంతరం సర్పంచ్ తౌటం లక్షి ్మ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడారు . గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల విద్యార్థినిలకు కాస్మోటిక్ చార్జీలను పెంచి, పౌష్టికాహారాన్ని అందిస్తుందని స్పష్టం చేశారు. విద్యార్థులు ఆశ్రమ పాఠశాలలను సద్వినియోగం చేసుకుని, క్రమశిక్షణతో చదివి అత్యున్నత స్థానాలలో ఉండాలని ఆకాంక్షి ంచారు. రూ 38 లక్షల అభివృద్ధి నిధులతో కస్తూర్బా గాంధీ పాఠశాలలో మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్మాణం, అదనపు తరగతి గది, ప్రహరీ గోడ ఎత్తు పెంచడం లాంటి పనులకు వినియోగించనున్నారు. సమావేశంలో మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి, డీఈవో రాజేందర్, ఎంఈఓ రఘుపతి, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సుమలత, ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్, ఎంపీడీవో జయశ్రీ, తహసిల్దార్ వసంతరావు, మాజీ ఎంపీటీసీ కటుకూరి పద్మ నరేందర్, కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం

**భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 08, ప్రభాతవార్త:**



భూపాలపల్లి మండలం గుడాడుపల్లి అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్య క్రమానికి సూపర్వైజర్ సునీత ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ 99 ప్రణాళికలో భాగంగా ఆరోగ్యం విద్యాభివృద్ధి కోసం అంగన్వాడి కీలక పాత్ర పోషిస్తున్నాయని మాట్లాడారు.. ముఖ్యఅతిథిగా ఉపసర్పంచ్ మాధవి, వార్డ్ మెంబర్లు మంజుల అంగన్వాడి టీచర్లు శారద అమ్మక గర్భిణీలు , పిల్లలు హాజరైనారు..

## సాదా బైనమా దరఖాస్తులు నెల రోజులలో పరిష్కరించాలి

**తహసిల్దార్ లక్ష్మీ రాజయ్య**

**భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 08, ప్రభాతవార్త:**



సాదా బైనామా క్రమబద్ధీకరణ పై ప్రభుత్వం నుండి స్పష్టమైన ఆదేశాలు రావడంతో బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో త ఎ ా సి ల ్ద ర లక్షీ ్మరాజయ్య గ్రామ పాలన అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో తాసిల్దార్ మాట్లాడుతూ సాదా బైనమా దరఖాస్తు పరిష్కారానికి భూభారతి చట్టం 2025 కింద ప్రభుత్వం ప్రత్యేక మార్గదర్శకాలు విడుదల చేసిందని దాన్ని క్రమం అమ్మిన వ్యక్తి నుండి అఫిడవిట్ ఇవ్వాలన్న నిబంధనను మినహాయింపు ఇస్తూ కొనుగోలుదారు నుండి మాత్రమే అఫిడవిట్ తీసుకోవాలని తెలిపారు.. 12 అక్టోబర్ 2020 నుండి 10 నవంబర్ 2020 మధ్య కాలంలో సాదా బైనమా ద్వారా అప్లికేషన్ పెట్టుకున్న దరఖాస్తు దారుల నుండి దరఖాస్తులు సేకరించి హక్కులు కల్పించే క్రమంలో అన్ని అర్హతలను పరిశీలించి సమగ్ర విచారణ నివేదికలతో ఆ సాదాబైనామా దరఖాస్తుల ను కార్యాలయంలో సమర్పించాలని ఎమ్మార్వో ఆదేశించారు.. సాదా బైనమాల క్రమబద్ధీకరణ ప్రక్రియ 30 రోజులలో పూర్తిచేయాలని భూ పరిపాలన కమిషనర్ హైదరాబాద్ నుండి ఆదేశించినట్లు ఈ సందర్భంగా తెలిపారు.. ఈ సమావేశంలో నాయబ్ తహసిల్దార్ అంజలి రెడ్డి, మండల ఆర్ ఐ రామస్వామి, జి పి ఓ లు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**చిట్యాల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో కేర్ దయాబెటిక్, శరత్ మాక్సి విజన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి రోగులనుండి విశేష స్పందన లభించింది. వైద్య శిబిరంలో బిపి, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించారు. రోగులు ఉదయాన్నే వైద్య శిబిరానికి చేరుకుని వైద్య పరీక్షల కోసం బారులు తీరారు. ఈ శిబిరంలో 110 మంది బిపి, షుగర్ కు సంబంధించిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు కేర్ దయాబెటిక్ సెంటర్ మేనేజర్ డి రమేష్, డి ఎం ఓ డాక్టర్ సిరి, తెలిపారు. 99 మంది కంటికి సంబంధించిన లోపాలు గల బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు శరత్ ఆసుపత్రి క్యాంపు కోఆర్డినేటర్ వెంకట్రావు, ఆప్తోములజిస్ట్ డాక్టర్ కల్పన తెలిపారు. శిబిరంలో సర్పంచ్ తౌటం లక్షి ్మ అంతయ్య, ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యుడు తౌటం నవీన్ రోగులు పాల్గొన్నారు.



# చట్టబద్ధ వైద్య సేవల ప్రొత్సాహానికి వైద్యశాఖ కట్టుబడి ఉంది

**-జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి రవిరాథోడ్**

**మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్8,ప్రభాతవార్త:** జిల్లాలో ఆడ శిశు రక్షణ, మహిళల ఆరోగ్య హక్కుల పరిరక్షణ, చట్టబద్ధ వైద్య సేవల ప్రొత్సాహం కోసం వైద్యశాఖ కట్టుబడి ఉందని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్ అన్నారు. బుధవారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డియంహెచ్‌వో మాట్లాడుతూ జిల్లాలో గర్భధారణ పూర్వ, ప్రసవ పూర్వ రోగ నిర్ధారణ పద్ధతుల చట్టం-1994, ఎంటిపి చట్టం అమలు పరిస్థితి, సంబందిత వైద్య సంస్థల పర్యవేక్షణ, చట్టబద్ధ నిబంధనల అమలు, రికార్డు నిర్వహణ, తనిఖీలు, అవగాహన కార్యక్రమాలను వివరించారు. ఆర్‌ఎంవో డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ పిసిపిఎన్‌డిటి చట్టం ఉల్లంఘన, లింగ నిర్ధారణ, అనధికారిక గర్భస్రావాలు, రికార్డు లోపాలు వంటి అంశాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సబందిత శాఖలు, పర్యవేక్షణ బృందాలు, వైద్య అధికారుల నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ చట్టాల అమలును పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో ప్రొగ్రాం ఆఫీసర్ ఆక్టర్ సారంగం, డాక్టర్ నాగేశ్వరరావు, సిడబ్లూసి నాగవాణి, అరుణ, డిడబ్ల్యూవో సబిత, ప్లీడర్ నాగేశ్వర్, కే వి రాజు, మనోహర్, లోక్య, కమలాకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## మంగళ్‌పాండే వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**బయ్యారం,ఏప్రిల్8,ప్రభాతవార్త:**



1857ప్రప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి అంకురార్పణ చేసిన వీర జవాన్ మంగళ్ పాండే. ఆయన వర్ధంతి సందర్భంగా వారి త్యాగాలను స్మరించుకోవాలని కాంగ్రెస్ నాయకులు సూరం సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి తన ప్రాణాలను సైతం అర్పించిన మంగళ్‌పాండే దశభక్తి, ధైర్య సాహసలకు ప్రతీకగా నిలిచారన్నారు. ఆవు, పంది కొవ్వుతో కూడిన ఎన్‌ఫీల్డ్ రైఫిల్స్ వాడటానికి నిరాకరించి 29మార్చి1857న బ్రిటిష్ అధికారులపై తిరుగుబాటు చేసిన సమయంలో 8ఏప్రిల్1857న మంగళ్‌పాండేను బ్రిటిష్‌వారు బారక్‌పూర్‌లో ఉరితీశారు. ఈ ఘటన 1857సిపాయిల తిరుగుబాటుకు, భారత స్వాతంత్ర్య పోరాటానికి స్ఫూర్తినిచ్చిందని సుధాకర్‌రెడ్డి తెలిపారు.

## జగ్గుతండాలో వికాసిత్ భారత్ జిరామ్‌జి పనులు ప్రారంభం

**బయ్యారం,ఏప్రిల్8,ప్రభాతవార్త:**



జగ్గుతండా గ్రామంలోని బంజారాతండా సమీపంలో ఉన్న తురుకొనికుంటలో వికాసిత్ భారత్ జి రామ్ జి పనులు జగ్గుతండా సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ, ఉప సర్పంచ్ గుంజ వీరస్వామి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కూలీలందరు పని చేసే సమయంలో తగిన జాగ్రత్తలు చేయాలని అలాగే వేసవికాలం కావడంతో త్వరగా వచ్చి పని ప్రారంభం చేసి ఎండలు ఎక్కువ కాకముందే పనికాలం పూర్తి చేసి త్వరగా ఇంటికి వెళ్లాలని అన్నారు. పనులు చేస్తున్న సమయంలో తగినంత నీరు త్రాగుతూ డీహైడ్రేషన్ బారిన పడకుండా చూసుకోవాలని తెలిపారు. పనిప్రదేశంలో త్రాగునీటి సౌకర్యం కల్పించాలని సిబ్బందికి సూచించారు. వార్డు సభ్యులు కంద్రాతి యాకేష్, ఈసం పావని, దుర్గారావు, సెక్రెటరీ శ్రీహరి, యువకులు సమ్మయ్య, ఎల్లయ్య, నాగేంద్రచారి, నాగబాబు, సునిల్, యాకేష్, ఫీల్డ్ అసిస్టెంట్ బావ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల జెఎసి సమ్మె ప్రారంభం

**బయ్యారం,ఏప్రిల్8,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లాలో విద్యుత్ ఆర్టిజన్ల సమ్మె ప్రారంభమైంది. సమ్మెలో 150 మందికి పైగా ఉద్యోగులు పాల్గొనడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం ఉంది. ఆర్జిటన్ ఉద్యోగులను క్రమబద్ధీకరించడం, అన్మాండ్ కార్మికులను ఆర్టిజన్‌లుగా గుర్తించడం, వేతన సవరణ తదితర డిమాండ్ల సాధనకై ఈ ఆందోళన చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్జిటన్లను విద్యుత్ ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులర్ చేయాలన్నారు. విద్యార్హతల ఆధారంగా పదోన్నతులు కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం, ఇతర పెండింగ్ సమస్యలను పరిష్కారం చేయాలన్నారు. టిజిఎన్‌పిడిసిఎల్ టివి జెఎసి చైర్మన్ దారావత్ సికిందర్, సలీంపాషా, రాంబాబు, వెంకటనర్సన్న, చింత ఎల్లయ్య, అశోక్, భాస్కర్, మసూద్‌పాషా, వెంకటేశ్వర్లు, కుమార్, సురేష్, గంగరాజు పాల్గొన్నారు.

## ఎస్‌జిటి ఉపాధ్యాయుల మండల ఫోరం ఎన్నిక ఏకగ్రీవం

**మరిపెడ,ఏప్రిల్8,ప్రభాతవార్త:**



ఎస్‌జిటి ఉపాధ్యాయుల మరిపెడ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు పెనుగొండ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ ఎన్నికల్లో మండల అధ్యక్షునిగా గండి కరుణాకర్, ప్రధాన కార్యదర్శిగా భరత్, కోశాధికారిగా తల్లాడ శ్యామ్ ఎన్నికైయ్యారు. గౌరవ అధ్యక్షులుగా వెంకన్న, మంగిలాల్‌లు ఎంపికైయ్యారు. ఉపాధ్యక్షులుగా లింగయ్య, చంద్రశేఖర్, యాకయ్య ఎన్నిక కాగా మహిళా కార్యదర్శులుగా రజిత, శోభారాణి బాధ్యతలు చేపట్టారు. సంయుక్త కార్యదర్శులుగా విజయ్ కిరణ్, వినోద్‌కుమార్, కౌన్సిలర్లుగా యాదగిరి, లింగయ్య, సాంబశివరావు, వీరన్న, రాజశేఖర్‌లు ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్‌జిటి ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం అవిశ్రాంతంగా కృషిచేస్తామని, ఎస్‌జిటి ఉపాధ్యాయులపై ఉన్న వివక్ష పూర్తిగా తొలగేవరకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రాబోయే ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో ఎస్‌జిటి ఉపాధ్యాయులకు ఓటుహక్కు కల్పించాలని డిమాండ్ చేశారు.

## బాధిత కుటుంబానికి చేయూత

**బయ్యారం,ఏప్రిల్8,ప్రభాతవార్త:** బయ్యారం మండలం సింగారం గ్రామపంచాయతీలో కొంద్ర రాములు, సుశీల కుమారుడు కొంద్ర వెంకన్న అనార్యోగంతో ఇటీవల మరణించారు. వారి కుటుంబానికి దశదినకర్మలకు సహాయంగా 50కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చుంచు మమతా సాయికిరణ్, కొత్తపల్లి సీతారాములు, వార్డు సభ్యులు చుంచు అనిల్‌కుమార్, చెరుకుపల్లి మనిషా, లాల్యానాయక్, అనితరాందాస్, గ్రామ అధ్యక్షులు గంగావత్ రవినాయక్, నాయకులు రవి, వెంకన్న, జీనుగు వెంకన్న, అమర్సింగ్, మహేష్, స్వరూపరాణి, రాజమ్మ, ఉపేందర్, సంతోష్, హరీష్, బాబురావు, రాములు, రమణ తదితరులు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ఆల్ ఇండియా డ్యూటీ మీట్‌లో మెరిసిన తెలంగాణ రాష్ట్రం

**మహబూబాబాద్ క్రైమ్,ఏప్రిల్8,ప్రభాతవార్త:**



ఆల్ ఇండియా డ్యూటీ మీట్‌లె తెలంగాణ రాష్ట్రం ప్రతిభ కనబర్చింది. మహారాష్ట్రలోని నాగపూర్‌లో మార్చి 29 నుండి ఏప్రిల్ 3వరకు జరిగిన ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో యాంటీ సబోటేజ్ చెక్ విభాగంలో విశేష ప్రతిభ కనబరిచింది. యాక్సెస్ కంట్రోల్ విభాగంలో సిల్వర్, వీవీఐపీ రూమ్ సెర్చ్ విభాగంలో గోల్డ్‌మెడల్, వీవీఐపీ వెహికిల్ సెర్చ్ విభాగంలో గోల్డ్ మెడల్ సాదించారు. ఈ విషయానికి తొడ్పాటు అందించిన మహబూబాబాద్ జిల్లా బీడీ టీం విభాగానికి చెందిన కోచ్ కే.అంజయ్యను బుధవారం జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. ఏ.ఆర్ డీఎస్పీ ఎం.శ్రీనివాస్, ఆర్.ఐ సోములు, టి.నాగేశ్వర్‌రావు, ఆర్ఎస్ఐ జి.శేఖర్‌లు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా సెన్సెస్ డ్యూటీలు

**మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్8,ప్రభాతవార్త:**



జనగణన-2027లో భాగంగా జిల్లాలో సూపర్ వైజర్లు, ఎన్యుమరేటర్ల విధుల కేటాయింపులో మండలాల విద్యాధికారులు నిబంధనలు పాటించకుండా ఇష్టారీతిలో వ్యవహరిస్తున్నారని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్ ఆరోపించారు. బుధవారం సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో, ఆయా మండలాల్లో నిబంధనల మేరకు డ్యూటీలు కేటాయించాలని పలుమార్లు వినతులు అందజేసిన అవేమి లెక్కచేయకుండా సీనియారిటిని పాటించకుండా వారికి అనుకూలంగా ఉన్న వారికి డ్యూలీలు కేటాయించారన్నారు. కొంతమంది ఉపాధ్యాయులు ఆయా మండలాల్లో జిల్లాలో ఏ కార్యక్రమాలు జరిగినా రిసోర్స్ పర్సన్స్‌గా వెళుతూ పాఠశాల విధులకు సక్రమంగా హాజరుకావడం లేదన్నారు. మహబూబాబాద్ మండలంలో ఎలాంటి శిక్షణ కార్యక్రమం, ఆర్థిక ప్రయోజనం పొందే అవకాశం ఉన్న ఏ కార్యక్రమమైనా మిగిలిన ఉపాధ్యాయులకు అవకాశం లేకుండా ప్రధానంగా ఐదుగురు ఉపాధ్యాయులు మాత్రమే డ్యూటీలు వేయించుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చీకటి ఉపేందర్, రాచకొండ ఉపేందర్, విద్యాసాగర్, ప్రభాకర్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రఫిక్, మురళి, నరేష్, మోహన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణి

**బయ్యారం,ఏప్రిల్8,ప్రభాతవార్త:**



బయ్యారం మండలంలోని కోయగూడెం గ్రామ పంచాయతీలో సీఎం సహాయనిధి చెక్కులను సర్పంచ్ లింగానాయక్ పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు అండగా నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఇటీవలే అనారోగ్యంతో చికిత్స చేయించుకొని సీఎం సహాయనిధి కోసం ధరఖాస్తు చేసుకున్న వారికి చెక్కులు మంజూరు కావడంతో లబ్ధిదారులకు సర్పంచ్ లింగానాయక్ బుధవారం చెక్కులను అందజేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి, చెక్కుల మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యే కనకయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ఉన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్సై సురేష్

నరసింహుల పేట ఏప్రిల్ 8 ప్రభాతవార్త



నరసింహుల పేట మండలం కౌసల్య దేవి పల్లి గ్రామంలో బుధవారం చలివేంద్రాన్ని స్థానిక ఎస్సై సురేష్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని వాహనదారులు ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్య తలెత్తకుండా గ్రామంలో పలు స్వచ్ఛంద సంస్థ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఇలాంటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం పట్ల వారిని అభినందించారు.

## చిన్నాగారం 'అంబేద్కర్ యువజన సంఘం' నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షుడిగా చెడుపాక యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా భూక్య బాలాజీ, కోశాధికారిగా బైరు శ్రీనివాస్ గౌడ్

ఇనుగుర్తి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:

ఇనుగుర్తి మండలంలోని చిన్ననాగారం గ్రామంలో బుధవారం అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎంపిక అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. మండల అడ్ హాక్ కమిటీ అధ్యక్షులు, సర్పంచ్ జాటోతు హరిచంద్ నాయక్ పర్యవేక్షణలో గ్రామ యువకులు, పెద్దల సమక్షంలో ఈ ఎన్నికను ఏకగ్రీవంగా నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని, యువతను సన్మార్గంలో నడిపించేందుకు ఈ కమిటీని ఎన్నుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. యువజన సంఘం బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు గ్రామస్తులు, యువత కలిసి కింది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చెడుపాక యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా భూక్య బాలాజీ, కోశాధికారిగా బైరు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులుగా రమేష్, వెంకన్న, ప్రవీణ్, సహాయ కార్యదర్శులుగా వినయ్ గౌడ్, సురేష్, సాయికుమార్ లు ఎన్నికైనట్లుగా తెలిపారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన నాయకులు మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో సామాజిక చైతన్యం తీసుకురావడంతో పాటు, యువ తను ఐక్యంగా ముందుకు నడిపించి గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తా మని ధీమా వ్యక్తం చేశారు. అంబేద్కర్ కలలు కన్న సమసమాజ స్థాపనకు తమ వంతు కృషి చేస్తామని, పేదలకు అండగా నిలుస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెడుపాక సుజాత యాకయ్య, అడ్ హాక్ కమిటీ సభ్యులు పప్పుల వెంకన్న తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామ యువకులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.



## ఎంపీ వద్దిరాజుకు అక్షర కానుక అందజేసిన ఇనుగుర్తి మధు

### విమలక్క సమక్షంలో వీఆర్సీ రికార్డింగ్ స్టూడియో బ్రోచర్ ఆవిష్కరణ

### మధును మనస్ఫూర్తిగా ఆశీర్వదించిన ఎంపీ రవిచంద్ర

ఇనుగుర్తి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు ఇనుగుర్తికి చెందిన ప్రముఖ గాయకుడు, వద్దిరాజు రవిచంద్రం అభిమాని ఒరుగంటి మధు శుక్రవారం నాడు ఘనంగా అక్షర కానుక ను బహుకరించారు. సుప్రసిద్ధ గాయకురాలు అరుణోదయ విమలక్క, సౌండ్ ఇంజనీర్ రవితో కలిసి ఆయన ఎంపీ రవిచంద్రను




మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర (వీఆర్సీ) పేరులో దాగి ఉన్న అంతరార్థాన్ని, ఆయన విశిష్టమైన వ్యక్తిత్వాన్ని, సామాజిక సేవలో ఆయన చూపుతున్న గొప్పతనాన్ని అక్షర రూపంలో వర్ణిస్తూ ఈ అక్షర కానుక ను రూపొందించారు. దీనిని ఒక అందమైన ఫ్రేమ్‌గా కట్టించి విమలక్క చేతుల మీదుగా మధు ఆయనకు బహూకరించారు. తన అభిమానాన్ని ఈ వినూత్న రీతిలో చాటుకున్న మధును చూసి ఎంపీ సంతోషం వ్యక్తం చేశారు. ఇదే సందర్భంగా, హన్మకొండలోని సుబేదారిలో ఒరుగంటి మధు నూతనంగా నెలకొల్పనున్న వీఆర్సీ రికార్డింగ్ స్టూడియో !! డీజే సౌండ్స్ కు సంబంధించిన బ్రోచర్‌ను ఎంపీ వద్దిరాజు రవిచంద్ర చేతుల మీదుగా లాంఛనంగా ఆవిష్కరించారు. ఎంపీ ఆశీస్సులతోనే తాను ఈ నూతన అడుగు వేస్తున్నట్లు మధు ఈ సందర్భంగా తెలిపారు. కళారంగంలో మరింత ఎత్తుకు ఎదగాలని, నూతనంగా ప్రారంభిస్తున్న రికార్డింగ్ స్టూడియో విజయవంతం కావాలని ఈ సందర్భంగా మధును ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆత్మీయంగా అభినందించి, తన ఆశీస్సులు అందజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

నరసింహుల పేట ఏప్రిల్ 8 ప్రభాతవార్త

నరసింహుల పేట మండలం గోల్ బోడకా తండా గ్రామపంచాయతీ పరిధిలోని గోలుతండకు చెందిన లూనావత్ శీను విజయ గార్ల కుమార్తె మోనిక కృష్ణ వివాహ వేడుకల కార్యక్రమానికి బుధవారం మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కిషన్ నాయక్ వెంకన్న రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## కోమటిపల్లి పంచాయతీ కార్యదర్శికి గ్రామస్తుల సన్మానం

### గ్రామాభివృద్ధికి కృషి చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆకాంక్ష

ఇనుగుర్తి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:

కోమటిపల్లి గ్రామానికి నూతన పంచాయతీ కార్యదర్శిగా విచ్చేసిన రమణమూర్తిని గ్రామ సర్పంచ్ మద్దెల భిక్షపతి, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువా కప్పి, పూలబొకే అందించి సాదర స్వాగతం పలికారు. సత్కారం అనంతరం ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు మాట్లాడుతూ.. నూతనంగా విచ్చేసిన సెక్రెటరీ రమణమూర్తి కోమటిపల్లి గ్రామ సమగ్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేయాలని కోరారు. స్థానిక ప్రజల సమస్యల పరిష్కారంలో వారికి ఎల్లప్పుడూ తోడుగా, అండగా నిలవాలని ఆకాంక్షి ంచారు. గ్రామస్తులకు నిరంతరం అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ పథకాలను అర్హులకు చేరవేయడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్దెల భిక్షపతి, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లం అజయ్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు ఆరెందుల శేఖర్, కార్యదర్శి ఆరెందుల రాజు, నాయకులు గోసుల సురేష్, దొండ శ్రీను, అలాగే కార్యదర్శి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా భూపాల్ నాయక్ జన్మదిన వేడుకలు

నరసింహుల పేట ఏప్రిల్ 8 ప్రభాతవార్త

మండల కేంద్రంలో బుధవారం యువ పారిశ్రామిక వ్యాపారవేత్త యువ దళపతి శ్రీ నానావత్ భూపాల్ నాయక్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో భూపాల్ నాయక్ టీం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాల్ నాయక్ కోఆర్డినేటర్ చెలమల్ల గణేష్ ఆధ్వర్యంలో



భూపాల్ నాయక్ జన్మదిన వేడుక సందర్భంగా కేకును కట్ చేసి అనంతరం వృద్ధులు వికలాంగులు వితంతువులకు పండ్లను పంపిణీ చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ భూపాల్ నాయక్ యువసేన ఆధ్వర్యంలో రైతులు సంక్షేమంతో పాటు గ్రామాల అభివృద్ధి కావలసిన నిధులు పలు సామాజిక సేవలు నిర్వహించి నిరంతరం సమస్యల కోసం కృషి చేస్తున్న మహా నాయకులు భూపాల్ నాయక్ అని కొనియాడారు.

## ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యతమైన విద్య

### ఎంఈఓ రామ్మోహన్రావు

నరసింహుల పేట ఏప్రిల్ 8 ప్రభాతవార్త

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుతున్న విద్యార్థులకు నాణ్యతమైన విద్యతోపాటు పౌష్టికాహారమైన ఆహారాన్ని అందించడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని 2026 27 విద్యా



సంవత్సరంలో నూతన విద్యార్థుల నమోదు కార్యక్రమా ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు రాబోయే నూతన విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో బలపేతం కోసం పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేకమైన ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం శేఖర్ రాజు లింగరాజు నరేందర్ జైపాల్ రెడ్డి వర కుమార్ సమ్మరాజు మంగీలాల్ రవి రాగిణి సుజాత పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరిస్తాము సర్పంచ్ యాకయ్య

నరసింహుల పేట ఏప్రిల్ 8 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఎలాంటి సమస్యతలెత్తిన ప్రజలిచ్చిన ఫిర్యాదు మేరకు తక్షణమే స్పందించి వేణువెంటనే పరిష్కరిస్తామని మండల కేంద్ర సర్పంచ్ పెదమాముల యాకయ్య అన్నారు మండల కేంద్రంలో వేసవికాలం దృష్టిలో పెట్టుకొని త్రాగునీటి సమస్య తలెత్తకుండా చేతి పంపులను మరమ్మతు



చేయించి అనంతరం ఆయన మాట్లాడుతూ ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని త్రాగునీటి సమస్య తలెత్తకుండా ఎప్పటి కప్పుడు పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు.

# కష్టానికి మారుపేరు సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ కనకయ్య..

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :

విద్యుత్‌శాఖలో సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కనకయ్య తన సేవాభావంతో ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈసందర్భంగా గుండ్ల సింగారంలోని 33/11 కెవిఎస్ఎస్ యాదవనగర్ సబ్‌స్టేషన్ ఆవరణలో గూడపు కనకయ్య సొంత ఖర్చులతో సబ్ స్టేషన్ ఆవరణంలో ఆయన చేపట్టిన పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు అందరి ప్రశంసలు అందుకుంటున్నాయి.



**– పచ్చదనం వైపు అడుగులు..:**

సబ్‌స్టేషన్ పరిసరాలను పచ్చగా మార్చాలనే లక్ష్యంతో కనయ్య మొత్తం 18రకాల చెట్లను నాటారు. వీటిలో11రకాల పండ్ల మొక్కలు ఉండడం విశేషం. భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ఈ మొక్కలను పెంచడం ద్వారా పర్యావరణానికి తోడ్పడటమే కాకుండా సమాజానికి మంచి సందేశం ఇస్తున్నారు.

**– భద్రతకు ప్రాధాన్యం..:**

సబ్‌స్టేషన్‌కు గేటు లేకపోవడం వల్ల అనేక సమస్యలు ఎదురవుతున్న నేపథ్యంలో స్వయంగా ముందుకు వచ్చి తన సొంత ఖర్చులతో ఇనుప గేటును తయారుచేసి దాని రక్షణకి కృషి చేస్తున్నారు. దీని ద్వారా ఆవరణలో భద్రత మెరుగుపడటమే కాకుండా విద్యుత్ పరికరాల రక్షణకు కూడా తోడ్పడింది.

**– సేవాభావంతో కార్యక్రమాలు..:**

సంస్థ నాకు జీవనోపాధి ఇస్తుంది అందుకే సంస్థకు నేను కూడా ఏదో చేయాలని అనే భావంతో ఈకార్యక్రమాలు చేపట్టినట్లు కనకయ్య తెలిపారు. తన కృషితో సబ్‌స్టేషన్‌ను శుభ్రంగా, పచ్చగా మార్చడం ద్వారా ఇతరులకు కూడా ప్రేరణగా నిలుస్తున్నారు.

**– ఆదర్శంగా నిలుస్తున్న కనకయ్య...:**

ప్రస్తుత కాలంలో ఉద్యోగ బాధ్యతలతోపాటు సామాజిక బాధ్యతను కూడా గుర్తుంచుకొని పనిచేస్తున్న కనకయ్య వంటి వ్యక్తులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతీ ఒక్కరు చెట్లు నాటాలని ఆయన సూచించారు. కనకయ్య కృషి కష్టానికి మారుపేరు అన్నమాటకు నిజమైన అర్థాన్ని చూపుతుంది.

# దివంగత ఆచార్య లింగమూర్తి స్మారకోపన్యాసానికి ఏర్పాట్లు

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :

దివంగత మాజీ వైస్ ఛాన్సలర్ అర్థశాస్త్ర విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య ఎన్.లింగమూర్తి స్మారక ఉపన్యాసం నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టినట్లు ఆచార్య ఎన్. లింగమూర్తి మెమోరియల్ ఎండోమెంట్ లెక్చర్‌ఫోరం అడహాక్ కమిటీ కన్వీనర్ ఆచార్య ఎం.ఎర్రగట్టు స్వామి తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత చెక్కును వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రంకు అందజేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విభాగ అధిపతి ఆచార్య బి.సురేష్ లాల్, డాక్టర్ చిర్రా రాజు పాల్గొన్నారు. ఇకపై ప్రతి సంవత్సరం డిసెంబర్ 14న ఆచార్య లింగమూర్తి జన్మదినాన్ని పురస్కరించుకుని స్మారక ఉపన్యాసాన్ని నిర్వహించేందుకు విశ్వవిద్యాలయానికి పూర్తి సహకారం అందిస్తామని ఆచార్య ఎర్రగట్టు స్వామి పేర్కొన్నారు.



# సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహా ఏర్పాటుకు స్థలం కేటాయించాలని వినతి

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయ క్యాంపస్‌లో సంత్ సేవలాల్ మహారాజు విగ్రహన్ని ఏర్పాటు చేయడానికి విశ్వవిద్యాలయ ప్రాంగణంలో 500 గజాల స్థలాన్ని కోరుతూ మాజీ పార్లమెంట్ సభ్యులు, విశ్వవిద్యాలయ బోటనీ విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య అజ్మీరా సీతారంనాయక్, ఇతర ఉద్యోగుల, విద్యార్థులతో కలిసి వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ప్రతిష్ఠించడం ద్వారా విశ్వవిద్యాలయంలో చదువుతున్న బంజారా విద్యార్థులకు మాత్రమే కాకుండా, మొత్తం విద్యార్థి సమాజానికి గొప్ప ప్రేరణగా నిలుస్తుందని ఆచార్య సీతారంనాయక్ పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు ఆచార్య బి.సురేష్‌లాల్, డాక్టర్ చిర్రారాజు, ఎస్సీ,ఎస్టీసెల్ సంచాలకులు డాక్టర్ ఎ.రాజు, డాక్టర్ డి.రమేష్, డాక్టర్ బి.దీపాజ్యోతితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాజ్యాధికార పార్టీని గ్రామస్థాయిలో ముందుకు తీసుకెళ్లాలి

## జిల్లా అధ్యక్షుడు ఐలేష్ యాదవ్

నరసింహుల పేట ఏప్రిల్ 8 ప్రభాతవార్త

తెలంగాణ రాజ్యాధికార పార్టీని గ్రామస్థాయిలో తీసుకువెళ్లాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ పల్ల బోయిన అశోక్ ముదిరాజ్ ఆదేశాల మేరకు



బుధవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ వివిధ పార్టీలకు చెందిన నాయకులు తెలంగాణ రాజ్యాధికారి పార్టీ మండల అధ్యక్షుడు సాయికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి జిల్లా అధ్యక్షుడు ఐలేష్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీల అందరూ కలిసికట్టుగా ఉండి ఐక్యమతంతోనే రాజ్యాధికారం సాధించవచ్చునని ఆయన అన్నారు అనంతరం మండలంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు తమ పార్టీలకు రాజీనామా చేసి పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి ఆయన మాట్లాడుతూ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీల రాజ్యాధికార కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి సంతోష్ జిల్లా యువజన అధ్యక్షుడు శరత్ పటేల్ నర్సింహులపేట మండల ప్రధాన కార్యదర్శి కొండ వెంకన్న మండల యూత్ అధ్యక్షుడు విజయ్ దంతాలపల్లి అధ్యక్షుడు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ప్రజలకు సేవలు అందించడంలో ఎల్లప్పుడూ ముందుంటుంది

## తొర్రూర్ సిఐ గణేష్

నరసింహుల పేట ఏప్రిల్ 8 ప్రభాతవార్త

పోలీసులు ప్రజలకు సేవలు అందించడంలో ఎల్లప్పుడూ ముందుంటారని



తొర్రూర్ సిఐ గణేష్ అన్నారు. బుధవారం మండలంలోని పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో ఆన్ సైట్ విధానంపై రామన్నగూడెం నరసింహపురం బంజర గ్రామంలో ఆన్ సైట్ విధానంపై ప్రజలకు అవగాహన కల్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ ఇకనుండి ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా ఇలాంటి నేరం జరిగిన పోలీసులే నేరుగా ఇంటికి వెళ్లి ఫిర్యాదు తీసుకుని సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై సురేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# చదువు లేకపోతే మూఢత్వమే

కేసముద్రం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

చదువు లేకపోవడం వల్ల వ్యక్తి మూఢత్వానికి లోనవుతాడని, ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాల్లో మంత్రాలు, మూఢనమ్మకాల ప్రభావం ఎక్కువగా



కనిపిస్తుందని జనవిజ్ఞాన వేదిక ప్రతినిధి చిర్ర యాకాంతం గౌడ్ అన్నారు. కేసముద్రం డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మండలంలోని కొత్తూరు గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాన్ని బుధవారం ఆయన సందర్శించి మాట్లాడారు. మూఢనమ్మకాలను కాకుండా శాస్త్రాన్ని మాత్రమే నమ్మాలని ఆయన పిలుపునిచ్చారు. ధైర్యమే మనిషికి గొప్ప ఆస్తి అని గ్రామ సర్పంచ్ సారంపల్లి దేవేంద్ర మోహన్ రెడ్డి అన్నారు. సమావేశానికి ముందు గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మైసయ్య, ఎన్ఎస్ఎస్ పీఓ రమేష్ నాయక్ గ్రామ యువకులు ఉదయ్, ప్రవీణ్, యాదగిరి, రవి, రాజు, మున్ని, రమాదేవి, మంజుల, సలీం, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్ర్రాల సందర్శన

గూడూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని చంద్రుగూడెం ప్రాంతంలో



నిర్వహిస్తున్న రెండు అంగన్వాడీ కేంద్రాలను, ఒక వైద్యశాఖ సబ్ సెంటర్ ను సర్పంచ్ వాంకుడోత్ సునీతకొమ్మాలు నాయక్ బుధవారం సందర్శించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా లబ్ధిదారులకు అందిస్తున్న సేవలను సమీక్షి ంచారు. ప్రభుత్వ మార్గదర్శనాల మేరకు సక్రమంగా సేవలు అందించాలని కోరారు. సబ్ సెంటర్ ను సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. దాని ద్వారా అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ వెంట ఉప సర్పంచ్ చంటి స్వామి, పంచాయతీ కార్యదర్శి మధుమోహన్ నాయుడు పాల్గొన్నారు.

# ఆట వస్తువులు పంపిణీ

గూడూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

మండలంలోని పొనుగోడు గ్రామ యువకులకు పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం ఆట వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ వినయ్ కుమార్, ఎస్సై గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశాల మేరకు గ్రామ యువకులకు ఈ ఆట వస్తువులు పంపిణీ చేయడం జరిగిందని, క్రీడల వల్ల యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండటమే కాకుండా వారి మధ్య స్నేహభావం పెంపొందుతుందని, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువకులు పాల్గొన్నారు.



# పేదవాడి ఆసుపత్రికి నిరక్ష్యపు రోగం

### వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రిలో కలెక్టర్, ఎమ్మెల్యేల ఆకస్మిక తనిఖీలు

### బయోమెట్రిక్ హాజరుపై కలెక్టర్ ఆగ్రహం

**వర్ధన్నపేట/ఏప్రిల్ 08 ప్రభాత వార్త**

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం వర్ధన్నపేట సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వార్డులను సందర్శించి రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు.ప్రభుత్వ ఆసుపత్రి అంటే పేదవాడి ప్రాణానికి భరోసా ఇచ్చే దేవాలయం కావాలి. కానీ వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రి మాత్రం





నిరక్ష్యానికి నిలయంగా మారిందని. సంయుక్తంగా చేపట్టిన ఆకస్మిక తనిఖీతో ఇక్కడి చేదు నిజాలన్నీ ఒక్కొక్కటిగా బయటపడ్డాయి. కలెక్టర్, ఎమ్మెల్యే లు కలిసి ఒక్కసారిగా తనిఖీ చేయగా ఆసుపత్రి వర్గాల్లో ఒక్కసారిగా వణుకు మొదలైంది.

**కలెక్టర్ రాకతో అధికారుల్లో వణుకు**

ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఆసుపత్రి గేటు వద్దకు కలెక్టర్ కారు రాగానే అక్కడున్న సిబ్బంది షాక్‌కు గురయ్యారు. కలెక్టర్ నేరుగా సూపర్డెంట్ రూమ్ కి చేరుకుని హాజరు పట్టిక స్వాధీనం చేసుకున్నారు. హాజరు పట్టికలో సంతకాలు ఉన్నాయి కానీ, విధుల్లో సిబ్బంది లేరని. తేదీ లేని లివ్ లెటర్స్ ఉన్నాయి అవి సూపర్డెంట్ ఎప్పుడైనా వారికి సెలవు ఇవ్వొచ్చు కదా అని ప్రశ్నించారు. హాజరు పట్టిక ను స్వాధీనం చేసుకొని బయోమెట్రిక్ యంత్రాలను పరిశీలించగా పలువురు వైద్యులు విధులకు గైర్హాజరైనట్లు తేలింది. ప్రభుత్వం జీతాలు ఇస్తోంది ప్రజలకు సేవ చేయడానికా? లేక ఇంట్లో కూర్చోవడానికా?" అని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, విధుల్లో లేని వారికి తక్షణమే మెమోలు జారీ చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు.

**దుర్గంధం మధ్యే రోగుల అవస్థలు**

వార్డుల్లోకి వెళ్ళిన కలెక్టర్ కు అపరిశుభ్రత స్వాగతం పలికింది. ఇంజక్షన్ బాక్స్,బ్యాండేజె బాక్స్, తదితర సామానులు నిలువ చేసే తుప్పు పట్టడం, డ్రైనేజీ వాసన, డోర్స్ లేని బాత్రూంస్, స్టోర్ రూంని తలపించిన ఇంజెక్షన్ రూమ్.ఎక్కడి గొంగడి అక్కడేలా వ్యవస్థ పట్టించుకోని అధికారులు డిసిహెచ్ఎస్ భవనం లో మెట్ల మార్గం నందు జెనరేటర్ తదితర వస్తువులతో బూత్ బంగ్లాను తలపించడంతో ఆగ్రహించిన కలెక్టర్ వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. రోగులు రోగాల నుంచి కోలుకోవడానికి ఇక్కడికి వస్తారు. కానీ ఇక్కడి దుస్థితి చూస్తుంటే కొత్త రోగాలు వచ్చేలా ఉన్నాయి. సూపరింటెండెంట్ గారు, మీరు ఏసీ గదుల్లో కూర్చోవడానికే ఉన్నారా? అంటూ కలెక్టర్ అక్కడికక్కడే సూపరింటెండెంట్‌పై సీరియస్ అయ్యారు.

**రోగి కన్నీరు.. ఎమ్మెల్యే భరోసా**

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రతి బెడ్ వద్దకు వెళ్లి రోగులను పలకరించారు. ఒక వృద్ధురాలు కన్నీళ్లు పెట్టుకుంటూ, అయ్యా, మందులు బయట కొనుక్కోమంటున్నారు అని ఫిర్యాదు చేయడంతో ఎమ్మెల్యే ఒక్కసారిగా మండిపడ్డారు. వెంటనే ఫార్మసీకి వెళ్లి స్టాక్ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. ప్రభుత్వ సరఫరా చేస్తున్న ఉచిత మందులు ఉండగానే బయటకు ఎందుకు రాస్తున్నారని డాక్టర్లు ను నిలదీశారు. పేద ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటే ఎంతటి వారినైనా సహించేది లేదని వైద్యం అందక ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదు అని ఆయన హెచ్చరించారు.

**సిబ్బందికి వార్నింగ్.. వ్యవస్థకు అల్టిమేటం**

తనిఖీ అనంతరం ఆసుపత్రి ఆవరణలో అధికారులతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 6 నుండి 12 వరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రత్యేక శుభ్రత, ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. పారిశుధ్యం మెరుగుపడాలి, ప్రతి వైద్యుడు సమయపాలన పాటించాలి. లేదంటే కఠిన చర్యలు తప్పవని ఇకపై తరచూ ఇలాంటి తనిఖీలు జరుగుతాయని, ఫిర్యాదుల కోసం ప్రత్యేక బాక్సు ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, జెడ్పీ సీఈఓ రాంరెడ్డి, జీఎం ఇండస్ట్రీస్ నరసింహమూర్తి, డీఎంఅండ్‌హెచ్ఓ సాంబశివరావు, డీసీహెచ్ఎస్ డాక్టర్ కే. రామ్మూర్తి, సీహెచ్‌సీ సూపరింటెండెంట్ నరసింహస్వామి, కమిషనర్ సుధీర్,తహసీల్దార్ విజయసాగర్ తదితర వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి

### పిల్లలకు యూనిఫాంలు పంపిణీ చేసిన సర్పంచ్ రిజిస్టర్లు, భోజన నాణ్యత పరిశీలన

**కాటారం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

చిదినేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బొప్పారం గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రాన్ని బుధవారం సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా కేంద్రంలోని రికార్డులను, పిల్లల హాజరు పట్టికను ఆయన నిశితంగా పరిశీలించారు.అనంతరం అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం మరియు నిల్వ ఉన్న సరుకులను తనిఖీ చేశారు. ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని నిబంధనల ప్రకారం నాణ్యతతో పిల్లలకు అందించాలని, కేంద్రం నిర్వహణలో ఎలాంటి నిరక్ష ్యం వహించకూడదని ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి సూచించారు.ఈ పర్యటనలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు సర్పంచ్ చేతుల మీదుగా స్కూల్ యూనిఫాంలను పంపిణీ చేశారు. చిన్నారులు క్రమం తప్పకుండా కేంద్రానికి రావాలని, వారికి సరైన విద్యాబుద్ధులు మరియు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ఆయాకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోరాళ్ళ రాజయ్య, పంచాయతీ సెక్రటరీ దేవేందర్, అంగన్వాడి ఆయా రాజేశ్వరి, గ్రామస్తులు మంతెన రాజు, కొరల వెంకటేష్, అంతర్గాం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## వినియోగంలోకి రాని కూరగాయల మార్కెట్

### -రోడ్లపై విక్రయాలతో ట్రాఫిక్ ఇక్కట్లు

**మరిపెడ,ఏప్రిల్9,ప్రభాతవార్త:**

పట్టణ అభివృద్ధి పేరుతో లక్షల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి నిర్మించిన కూరగాయాల మార్కెట్ నేడు వినియోగంలో లేక వెలవెలబోతుండగా అదే సమయంలో రోడ్లపై కొనసాగుతున్న కూరగాయాల విక్రయాలతో మరిపెడలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతుంది. ప్రజలకు, వ్యాపారులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో నిర్మించిన ఈ మార్కెట్ ప్రస్తుతం నిర్లక్ష్యానికి గురై ఉండడంతో స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. గత ప్రభుత్వ కాలంలో కూరగాయాల వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని ఎండలో ఎండిపోవడం, వర్షంలో తడువడం వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ఆధునిక సదుపాయాలతో



ఈ మార్కెట్ భవనాన్ని నిర్మించారు. అన్ని హంగులతో మార్కెట్‌ను ప్రారంభించినప్పటికీ అది కొద్దిరోజులకే పరిమితమైంది. ప్రస్తుతం వ్యాపారులు ప్రజలు నడిచే రోడ్లపై కూరగాయాలు అమ్మడంతో ప్రధాన రహదారులు ఇరుకుగా మారాయి. ఇదే ప్రాంతంలో పలు ప్రభుత్వ కార్యాలయాలు ఉండడంతో రోజువారి రద్ది మరింత పెరుగుతుంది. ఉద్యోగులు, ప్రజలు తమ పనుల కోసం వచ్చేటప్పుడు ట్రాఫిక్ కష్టాలు తప్పడంలేదు. అగ్నిప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో అగ్నిమాపక సిబ్బంది వేగంగా స్పందించాల్సిన సందర్భాఆల్లో రోడ్లపై ఉన్న రద్దీ కారణంగా ఆలస్యం జరుగుతోంది. రోడ్లపై రద్దీ కారణంగా తరుచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. కొన్ని సందర్భాఆల్లో ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కూడా లేకపోలేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటివరకు సమగ్ర చర్యలు కనిపించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తమవుతుంది. ప్రజాధనంతో నిర్మించిన మార్కెట్ వినియోగంలో లేకపోవడం ఒకవైపు, రోడ్లపై అనియంత్రితంగా జరుగుతున్న వ్యాపారం మరోవైపు పట్టణ శాసన వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తుతుంది. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి మార్కెట్‌ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకరావాలని, అదేవిధంగా రోడ్లపై వ్యాపారాలను నియంత్రించి ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని పట్టణవాసులు కోరుతున్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో సమస్యలు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## వేతనాల చెల్లింపునకు ముఖ గుర్తింపు హాజరు

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**

విశ్వవిద్యాలయంలో జీతాలు, వేతనాల చెల్లింపును ముఖగుర్తింపు హాజరుతో అనుసంధానం చేస్తున్నామని వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి తెలిపారు. విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అధ్యక్షతన నిర్వహించిన ముఖగుర్తింపు హాజరు అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీన్లు, ప్రిన్సిపాళ్లు, విభాగాధిపతులు, పాఠ్య




ప్రణాళికాధ్యక్షులు, ఓఎస్డీ, సంబంధిత అధికారులతో మాట్లాడిన వైస్ ఛాన్సలర్, వ్యవస్థను పూర్తి పారదర్శకతతో, క్రమశిక్షణతో అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. లీవ్‌ల మంజూరుపై పూర్తి అధికారం ప్రిన్సిపాళ్లకు ఉంటుందని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో ప్రతి విభాగం చురుకుగా పాల్గొనాలని సూచించారు. నాక్, ఎన్ఐఆర్ఎఫ్ ప్రమాణాలను చేరుకోవడం తప్పనిసరి అని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం మాట్లాడుతూ ఏప్రిల్ నెల నుంచి లీవ్‌ల నిర్వహణను పూర్తిగా ముఖగుర్తింపు హాజరు ద్వారా చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా కంప్యూటర్స్ సైన్స్ విభాగ అధ్యాపకులు పాలకమండలి సభ్యురాలు డాక్టర్ రమను, డాక్టర్ రమేష్‌లను అభినందించారు.

## చిట్యాల విలేకరిని పరామర్శించిన వార్త బృందం

చిట్యాల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:



చిట్యాల మండల విలేఖరి కటుకూరి మొగిలి ని జిల్లా వార్తాపత్రిక బృందం బుధవారం పరామర్శించారు. మొగిలి ఇటీవల మొగుళ్లపల్లి మండల కేంద్ర శివారు లో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న జిల్లా బ్యూరో ఇన్చార్జ్ రమేష్ ఆధ్వర్యంలో జిల్లా బృందం మొగిలి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో జిల్లా ఆర్సి ఇన్చార్జి ప్రసాద్, మహాదేవ్ పూర్ మొగుళ్లపల్లి, ఘన్ పూర్ విలేకరులు ఇనుముల సంతోష్, తిరుపతి, కుమారస్వామి తదితరులు ఉన్నారు.

## తాటి చెట్టు మీదినుండి పడి గీతా కార్మికుడికి గాయాలు

గణపురం, ఏప్రిల్ 8,ప్రభాతవార్త



గణపురం మండల కేంద్రానికి చెందిన గీతా కార్మికుడు నాయకపు రఘుపతి గౌడ్, బుధవారం తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారీ కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం రఘుపతి రోజువారిగా తాటి చెట్టు ఎక్కేందుకు వెళ్ళాడు. తాటి చెట్టు ఎక్కుతుండగా కాలుతో ఉన్న గుయ్యి. జరగడంతో కిందపడ్డాడు. అక్కడే ఉన్న తోటి గీతా కార్మికులు రఘుపతి నీ లేపి చికిత్స నిమిత్తం భూపాలపల్లి వంద పడకల ఆస్పత్రికి తరలించారు. రఘుపతికి కాలుకు. చెయ్యికి. తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ గీత కార్మికున్ని ఆదుకోవాలని గణపురం మండలం గీతా పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు మార్క మొగిలి. బూర రాజగోపాల్. మాదాసు అర్జున్. మార్క కుమార్. కేజీ కేఎస్ గౌరవ అధ్యక్షులు బత్తిని శివశంకర్ గౌడ్. మాదాసు రవి గౌడ్. గడ్డమీద రవి గౌడ్. మార్క కొమురయ్య గౌడ్. డిమాండ్ చేశారు

## విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**కె టి పి పి ప్రధాన గేటు ముందు ధర్నా**

గణపురం,ఏప్రిల్ 8, ప్రభాతవార్త

విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని బుధవారం కె టి పి పి ప్రధాన గేటు ముందు ధర్నా చేశారు. చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు వద్ద తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేశారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర జేఏసీ చైర్మన్ సతీష్ రెడ్డి. శ్రీధర్ గౌడ్. చింత ఎల్లయ్య. ప్రశాంత్ హాజరై మాట్లాడారు .గత బిఆర్ఎస్ ప్రభుత్వం రెగ్యులర్ చేస్తామని చెప్పి మోసం చేసిందనీ ఎన్నికల సమయం లో ఇప్పుడు అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మేము అధికారం లోకి వచ్చాక ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ లో వున్నా 23వేల మంది ఆర్టిజన్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పి గత ప్రభుత్వం చేసినట్టే ఇ ప్రజా ప్రభుత్వం కూడా మోసం చేసిందన్నారు. గత నెల 17వ తారీకు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగానే ఈ రోజు కెటిపిపి ప్రధాన గేటు ముందు ఆర్టిజన్ జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాల్గొన్నారు.



## విద్యుత్ బిల్లుల జారీలో కొత్త టెక్నాలజీ

**నిమిషాల్లోనే బిల్లులు**

గణపురం,ఏప్రిల్8,ప్రభాత వార్త

గణపురంతెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ కరెంట్ బిల్లుల జారీలో కొత్త టెక్నాలజీని ప్రవేశపెట్టింది. స్మార్ట్‌ఫోన్‌కు అమర్చే డాంగిల్ ద్వారా మీటర్ రీడింగ్ ఆటోమేటిక్‌గా స్కాన్ అయి, మినీ ప్రింటర్ ద్వారా నిమిషాల్లోనే బిల్లు జనరేట్ అవుతుంది. ఇది సిబ్బందికి, వినియోగదారులకు సౌకర్యవంతంగా ఉంటుంది. బిల్లులు మీసేవ, యూపీఐ యాప్స్, నెట్ బ్యాంకింగ్, గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎం, విద్యుత్ సంస్థల వెబ్‌సైట్ల ద్వారా చెల్లించవచ్చు.అని తెలిపారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడి

గణపురం,ఏప్రిల్ 8.ప్రభాతవార్త



గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామ వాస్తవ్యులు ఒద్దుల రత్నాకర్ రెడ్డి గారి తల్లి ఒద్దుల సరోజన గారు మృతిచెందగా విషయం తెలుసుకున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే "గండ్ర వెంకటరమణారెడ్డి" గారు వారి నివాసానికి చేరుకొని సరోజన పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు... వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో వారి వెంట గ్రామస్తులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గీత కార్మికుడికి తీవ్ర గాయాలు,

చిట్యాల ఏప్రిల్ 8 ప్రభాతవార్త :



మండల కేంద్రానికి చెందిన బుర మల్లయ్య అనే కార్మికుడు బుధవారం సాయంత్రం తాటి చెట్టు నుండి కింద పడడంతో తీవ్ర గాయాలు అయ్యాయి, గ్రామస్తుల తెలిపిన ప్రకారం మల్లయ్య తన గీతా వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కగా ప్రమాదవశాత్తు కిందికి జారడంతో కాళ్లు చేతులకు తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన తోటి గీత కార్మికులు చికిత్స నిమిత్తం మండల కేంద్రంలోని సివిల్ ఆస్పత్రికి తరలించారు,

## ఇస్సిపేట గ్రామంలో అంగడి ప్రారంభం

మొగుళ్లపల్లి,ప్రభాత వార్త, ఏప్రిల్ 08:

మండలంలోని ఇస్సిపేట గ్రామంలో వారాంతపు అంగడితో గ్రామస్తులకు ఎంతో మేలు జరుగుతుందని గ్రామ సర్పంచ్ యారా ముకుంద రెడ్డి , తహసీల్దార్ సునీత రెడ్డి, ఎంపిఓ సుభాష్ చంద్రబోస్, ఎస్సై ఎం సురేష్ లు అన్నారు. బుధవారం అంగడిని గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి బుధవారం అంగడి నిర్వహించడం వల్ల గ్రామ ప్రజలకు ఎంతో మేలు జరిగి లాభం చేకూరుతుందని అన్నారు. గ్రామస్తులు దూర ప్రాంతాలకు వెళ్లి కూరగాయలు వివిధ రకాల సరుకులను కొనుగోలు చేసేందుకు వెళ్లడానికి ఎంతో ఇబ్బంది పడే వారని ఇప్పుడు వారు ఎలాంటి ఇబ్బంది పడవద్దని ఉద్దేశంతో ఈ సంత ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సంతలో అన్ని రకాల సరుకులు దొరుకుతాయని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రామంలో ఈ సంతా ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బత్తిని శ్రీధర్ గౌడ్, చిట్యాల వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎండి రఫీ. తక్కలపల్లి రాజు, మాజీ ఎంపీపీ ఏరా సంజీవరెడ్డి పాల్గొన్నారు.



## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

మొగుళ్లపల్లి,ప్రభాత వార్త, ఏప్రిల్ 08:

అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేష్ బుధవారం తెలిపారు. మండలంలోని ఇస్సిపేట గ్రామానికి చెందిన సింగిరెడ్డి నిరంజన్ ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇస్సిపేట వాగు నుండి ఇసుకకు తరలిస్తుండగా పట్టుకోని అతనిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తు సహించేది లేదని ఆయన అన్నారు.

## విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే జీఎస్సార్

మొగుళ్లపల్లి, ప్రభాతవార్త, ఏప్రిల్ 08:



గ్రామీణ ప్రాంతాల బాలికలకు నాణ్యమైన విద్యతో పాటు సౌకర్యవంతమైన వసతి కల్పించడం ప్రభుత్వ లక్ష ్యమని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం మండలంలోని కోర్కిశాల గ్రామంలోని కేజీబీవీ హాస్టల్లో 35.152 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాల బాలికలకు నాణ్యమైన విద్యతో పాటు సౌకర్యవంతమైన వసతి కల్పించడం ప్రభుత్వ లక్ష ్యమని తెలిపారు. కేజీబీవీ హాస్టళ్లలో మౌలిక వసతులను మెరుగుపరచడం ద్వారా విద్యార్థినులు మరింత ఉత్సాహంతో చదువుకోవడానికి అవకాశం కలుగుతుందని అన్నారు. అదేవిధంగా, రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించి ప్రతి విద్యార్థికి మెరుగైన అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, వ్యక్తం ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఫ్యామిలీ ఫెస్ట్

మహబూబాబాద్,ప్రభాతవార్త,ఏప్రిల్ 8

.శ్రీ చైతన్య ఈటెక్నో స్కూలులో స్మార్ట్ లివింగ్ హ్యాపీ క్లబ్ 2.0లో భాగంగా ఫ్యామిలీ ఫెస్ట్ ను ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమానికి విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు,తాతయ్యలు, అమ్మమ్మలు,నానమ్మలు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థుల చేత పాదపూజను చేయించుకొని వారికి ఆశీస్సులు అందజేశారని పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ మదార్ తెలియజేశారు..అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ మాధర్ మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లలలో విద్యతో పాటు వారిలో నైతిక విలువలను పెంపొందింప చేయడానికి ఉపయోగపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిల్లలు వారి తల్లిదండ్రులకు పాదపూజ చేశారు. వారికి తల్లిదండ్రుల మీద ఉన్న ప్రేమను చాటుకున్నారు.శ్రీ చైతన్య యాజమాన్యం కేవలం విద్యనే కాకుండా..పిల్లల్లో నైతిక విలువలను కూడా పెంపొందింప చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా గొప్ప విషయం అని వారి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు,తల్లిదండ్రులకు,సిబ్బందికి శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్,డైరెక్టర్ శ్రీవిద్య,డీజీఎం చేతన్ మాధుర్ లు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ నరేష్,సి బ్యాచ్ ఇంచార్జి మల్లేశం, కుమారస్వామి,ఏవో సుధాకర్,పి ఈ టీ లు యాకయ్య,రాకేష్, క్లాస్ టీచర్లు పాల్గొన్నారు.



# ద్విచక్ర వాహనం అపహరించిన దొంగ అరెస్ట్

చందుర్తి ప్రభాతవార్త

భార్యా, పిల్లలతో బైక్ పై వచ్చానని గ్రామ శివారులో బైక్ లో పెట్రోల్ అయిపోయిందని ఓ వ్యక్తికి మాయ మాటలు చెప్పి బైక్ ఎత్తుకెళ్లిన దొంగను అరెస్టు చేసి చందుర్తి పోలీసులు బుధవారం రిమాండ్ కు పంపారు. చందుర్తి ఎస్ఐ, జిల్లెల రమేష్ కథనం ప్రకారం మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన పీసరి నాగరాజు వద్దకు 2025 సెప్టెంబర్ 19న ఆదిలాబాద్ జిల్లా నేరడి కొండ మండలం బుగ్గారం తండాకు చెందిన భూక్య కృష్ణ రాథోడ్ అనే వ్యక్తి వచ్చాడు. తను భార్యా పిల్లలతో బైక్ పై వస్తుండగా మార్గమధ్యలో బైక్ లో పెట్రోల్ అయిపోయిందని చెప్పి నాగరాజును బైక్ ఇవ్వమని అడిగాడు. ఈ మాటలు నమ్మిన నాగరాజు తన బైక్ ను భూక్య కృష్ణ రాథోడ్ కు ఇవ్వగా అతడు బైకును దొంగలించుకుని వెళ్ళాడు. దీంతో నాగరాజు చందుర్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు సీసీ కెమెరాల ఆధారంతో నిందితున్ని గుర్తించి బైకును సిజ్ చేసి, నిందితున్ని రిమాండ్ కు పంపినట్లు ఎస్సై రమేష్ తెలిపారు. కేసు చేదనలో ప్రతిభ కనబరిచిన కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్, కాదాసు రవి ల ను ఎస్సై రమేష్ అభినందించారు.

# కమలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ నూతన కార్యవర్గం నియామకం.

.30 మందితో నూతన మండల కమిటీ ఏర్పాటు.

.కమలాపూర్: ప్రభాతవార్త.

కమలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ నూతన కార్యవర్గాన్ని బుధవారం అధికారికంగా ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడు, సమచరణ ఏకాభిప్రాయం తర్వాత,పార్టీ బలోపేతమే లక్ష్యంగా చేపట్టిన సంఘటనా సంరచనా పర్వం2025 ప్రక్రియలో భాగంగా, జిల్లా అధ్యక్షుడు, జిల్లా సంరచనా ప్రభారీల ఏకాభిప్రాయంతో ఈ కమిటీని రూపొందించారు.ఈ నూతన మండల కమిటీలో ప్రధాన కార్యదర్శులుగా జెట్టి సారంగపాణి, తుర్పాటి భాస్కర్, ఉపాధ్యక్షులుగా పెండ్యాల ప్రభాకర్ రెడ్డి, ఏనుగుల రత్నాకర్, గోలా తిరుపతి, మోడెం సునీత నియమితులయ్యారు. కోశాధికారిగా చానుమల్ల సంజయ్ కుమార్ సహా మొత్తం 30 మందితో ఈ కార్యవర్గం ఏర్పాటయ్యింది.అనుబంధ విభాగాలైన వివిధ మోర్చాల అధ్యక్షులను నియమించారు. యువ మోర్చా అధ్యక్షులుగా రావుల ఆకాష్, కిసాన్ మోర్చా, పెండ్యాల తిరుపతి రెడ్డి, మహిళా మోర్చా సన్నపు పద్మ, ఓబీసీ మోర్చా బుర్ర కరుణాకర్, మైనార్టీ మోర్చా ఎండి. రాజ్ మహ్మద్, ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా జెర్రిపోతుల రాజేందర్ లు ఎంపికయ్యారు.ఈ నియామకాలను పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ అధికారికంగా వెల్లడించారు.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ విజయం అనంతరం, కమలాపూర్ మండలంలో పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ ప్రజా సమస్యలపై పోరాడేందుకు ఈ నూతన బృందం సిద్ధమైంది. ఈ నియామకాలతో క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకలాపాలు మరింత వేగవంతం కానున్నాయని నాయకులు పేర్కొన్నారు

# ప్రమాదవశత్తు గ్రామపంచాయతీ ఎలక్ట్రిషన్ మృతి

ఆత్మకూర్, ప్రభాతవార్త, ఏప్రిల్ 8

:బుధవారం విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ ఎలక్ట్రిషన్ సిబ్బంది పొగాకుల రాజు (42) ప్రమాదవశాత్తు జారి పడడంతో తలకు తీవ్ర గాయాలై మృతి చెందాడు. గ్రామపంచాయతీ సిబ్బంది వివరాలు ఇలా ఉన్నాయి.ఆత్మకూర్ మేజర్ గ్రామపంచాయతీకి ఎలక్ట్రిషన్‌గా విధులు నిర్వహిస్తున్న పొగాకుల రాజ్‌కుమార్ ప్రమాదవశాత్తు జారి పడటంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆయనను వరంగల్ ఎంజిఎంకు తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు.విషయం తెలుసుకున్న సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి, తక్షణ సహాయం కింద పదివేల రూపాయలు అందించారు. "మీ కుటుంబానికి మేము అండగా ఉంటాం" అని భరోసా ఇచ్చారు.ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి కూడా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వార్డు సభ్యులు తనుగుల సందీప్, భయ్యా కుమారస్వామిలు కూడా పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు



# రైతుల కష్టాలు ...ప్రభుత్వానికి పట్టవా?

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

రైతుల కష్టాలు ప్రభుత్వానికి పట్టడం లేదని, వడగళ్ల వానతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డిమైని గోపి డిమాండ్ చేశారు. బుధవారం కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో ఇటీవల వడగళ్ల వానతో నష్టపోయిన పంట పొలాలను బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్కర్ బాలాజీ,రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు తమ పంటను నష్టపోయి కన్నీరు మున్నీరవుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం వారి అసమర్థ పాలనకు నిదర్శనం అన్నారు. రైతు ఏడ్చిన రాజ్యం.. ఎద్దు ఏడ్చిన యవుసం బాగుపడ్డ చరిత్ర లేదని అన్నారు.. ఐదు రోజుల క్రితం కురిసిన అకాల వడగళ్ల వానకు మరిమడ్లలో రైతులు తీవ్రంగా నష్టపోయారని కళ్ళముందే పంటను నాశనమై అన్నదాతల ఆక్రందన ప్రభుత్వానికి మంచిది కాదన్నారు. సర్వేల పేరుతో కాలయాపన చేస్తూ రైతులను మభ్యపెడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. ఇప్పటివరకు పంట నష్టపోయి రైతులు ఆగమైతుంటే పరిహారాన్ని ప్రకటించకపోవడం ప్రభుత్వానికి సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించాలన్నారు. లేదంటే ప్రభుత్వం నుండి పరిహారం వచ్చే వరకు రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, నాయకులు పల్లం అన్నపూర్ణ, మాజీ ఎంపీటీసీ రేణుక,శ్రీనివాస్, కుమ్మరి దిలీప్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

.హసన్ పర్తి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

.తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆర్థికంగా బలపడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు అన్నాడు. బుధవారంగ్రేటర్ వరంగల్ పరిధిలోని 1,2,55,56,65,66 డివిజన్ లు ,హసన్ పర్తి మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 76 చెక్కులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని సంస్కృతి విహార్ ట్రైనింగ్ సెంటర్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని రూపాయలు 76,08 ,816 విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ముఖ్యంగా పేద కుటుంబాల్లో కుమార్తెల వివాహ సమయంలో ఎదురయ్యే ఆర్థిక ఇబ్బందులను తగ్గించేందుకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు ఎంతో ఉపయుక్తంగా మారాయని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనం అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.

# హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

పరకాల ఏప్రిల్ 8 (ప్రభాత వార్త



)పరకాల పట్టణంలో ఈ నేల 28న జరగబోయే హిందూ సమ్మేళ్లన్నం విజయవంతం చేయాలని హిందూ సమ్మేళన సమితిగౌరవ డాక్టర్ నాగబండి విద్యాసాగర్ కోరారు. మంగళవారం రాత్రి భవాని కుంకుమేశ్వర స్వామి ఆలయంలో అధ్యక్షుడు కొలుగూరి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ. హిందూ సమ్మేళనం కార్యక్రమానికి ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. హిందువులు అందరూ, కులాలకు, వర్ణాలకు, వర్గాలకు, అతీతంగా, పిల్లలు పెద్దలు మాతృమూర్తులు కుటుంబ సమేతంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. హిందూ సమ్మేళనం అనేది హిందూ ఐక్యతకు నిదర్శనమని తెలిపారు. వందలాదిమంది హిందువులు ఈ హిందూ సమ్మేళనంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోసహా అధ్యక్షుడు మాడుగుల పాపి రెడ్డి ప్రధాన కార్యదర్శి దుప్పటి సాంబశివుడు, కోశాధికారి యుగంధర్ శర్మ, పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, కౌన్సిలర్లు బండి శ్రీధర్, ఆకుల శ్రీధర్, రమేష్, పూర్ణాచారి, మాజీ వైస్ చైర్మన్ జయపాల్ రెడ్డి,బీజేపీ నాయకులు మేఘనాథ్, జయంతి లాల్ గారు వెన్నంపల్లి పాపన్న, ఎర్ర రామన్న తదితరులు పాల్గొన్నారు

# శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి చైర్మన్, డైరెక్టర్ల ఎన్నిక.

.కమలాపూర్: ప్రభాతవార్త.!!

కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామ కల్లుగీత పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి చైర్మన్, డైరెక్టర్లను ఎన్నుకున్నారు. శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి గౌరవ అధ్యక్షులుగా పంజాల సారయ్య గౌడ్, గుడి చైర్మన్ గా కొండ తిరుపతి గౌడ్, వైస్ చైర్మన్ గా దోనికేల బిక్షపతి గౌడ్, క్యాషియర్ గా గట్టు నారాయణ గౌడ్ ఎంపికయ్యారు. గుడి కమిటీ డైరెక్టర్లుగా పింజాల శంకర్ గౌడ్, మూల ఉపేందర్ గౌడ్, మాటూరి రాజు గౌడ్, రంగు శ్రీనివాస్ గౌడ్, చెరుకు తిరుపతి గౌడ్, దొమ్మటి నరేష్ గౌడ్ గారిని గౌడ కులస్తులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గౌడ కులస్తులు శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి అభివృద్ధికి కృషి చేస్తామని, గుడి కమిటీ సభ్యులు గుడి వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించాలని కోశారు. గుడి కమిటీకి నూతనంగా ఎంపికైన వారికి గౌడ కులస్తులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు, గుడి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు ప్రజలకు అవగాహన కల్పించాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

భీమదేవరపల్లి: ఏప్రిల్ 8 (ప్రభాతవార్త)

హనుమకొండ జిల్లా ముల్కనూర్ పోలీస్ స్టేషన్ ను హన్మకొండ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి అనంతరం సిపి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి సాధించి గ్రామీణ ప్రజల్లో సైబర్ నేరాలపై, డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. స్టేషన్లోని రికార్డులను పరిశీలించి హిస్టరీ సీట్లపై ప్రత్యేక దృష్టి సాధించాలని గ్రామాల పర్యటన తరచు నిర్వహించాలని దిశనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ డిసిపి ధార కవిత, ఎసిపి ప్రశాంత్ రెడ్డి, ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ ,ఎస్సై రాజు పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

పరకాల ఏప్రిల్ 8 (ప్రభాత వార్త )



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ కాలంలో రైతులు ఎదుర్కొన్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని, ఇకపై అలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతులకు సరైన ధరలు, సకాలంలో కొనుగోలు, మార్కెట్ సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రైతు బతుకుదెరువు మాత్రమే కాదు, అతని ఆర్థిక స్థితి మెరుగుపడేలా ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందని,పంటల కొనుగోలు సమయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా మార్కెట్ కమిటీలు, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని వివరించారు. రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు గోదాములు, తూకం యంత్రాలు, రవాణా సౌకర్యాలు అన్నీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. రాబోయే సీజన్ ను దృష్టిలో ఉంచుకుని, కొనుగోలు కేంద్రాలను ముందుగానే సిద్ధం చేయడం, మద్దతు ధరలు రైతులకు లాభదాయకంగా ఉండేలా చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. రైతు ఉత్పత్తికి సరైన విలువ దక్కేలా ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందని అన్నారు. రైతు బాంధవుడు, రైతు సమస్యలు తెలిసినవాడు.. రైతు కష్టాలను దగ్గరుండి చూసిన వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. రైతులకు సంబందించిన పంట రుణాలను ఏకకాలంలో రూ.2లక్షల రుణ మాఫీ చేసి రైతు బాంధవుడిగా మారిన నాయకుడు రేవంత్ రెడ్డి ఒక్కరేనన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే ఐదు గ్యారెంటీలను అమలు చేస్తున్నామన్నారు. ప్రతి రైతు కళ్లల్లో ఆనందం చూడాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. అలాగే పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను, ఉత్సాహవంతులైన యువతను ప్రోత్సహించడం, వారికి నామి నేటెడ్ పదవులు, పార్టీ బాధ్యతలలో సముచిత ప్రాధాన్యత ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ ముఖ్యమైన విధానమనీ, ఈ మార్పుల ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగా పనిచేస్తామన్నారు